ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 06, సెప్టెంబర్ 2023 16 పేజీలు



# గిరిజనులకు ఇంటి నంబర్ల కేటాయింపునకు చర్యలు చేపట్టాలి



- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జెడ్పీచైర్మన్ కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తాతా మధు, కలెక్టర్ ప్రియాంక ఆల

16వ పేజీలో...



2 లో..

వార్త ఎఫెక్ట్

## పరుగుపరుగున..
# ఫలకం ఏర్పాటు

భద్రాచలం, ప్రభాతవార్త :
రాష్ట్రపతి చేతులమీదుగా ఆవిష్కరించబడిన శిలాఫలకం కనిపంచకపోవడంపై అధికారులు నాలుక్కర్చుకున్నారు. ఆఘమేఘాల మీద యథా స్థానంలో ఆ ఫలకాన్ని అమర్చి జరిగిన పొరపాటును సవరించుకున్నారు.

**యథాస్థానంలో వెలసిన శిలాఫలకం**

చెదిరిపోయిన చారిత్రక జ్ఞాపకం అనే శీర్షిక ద్వారా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో దేశ ప్రథమ పౌరురాలికి జరిగిన అవమానంపై వార్త దినపత్రికలో ప్రత్యేక కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. వార్త కథనానికి స్పందించిన శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి స్పందిస్తూ ప్రసాద పథకం శిలాఫలకం ఏర్పాటు చేయాల్సిన టూరిజం అధికారులతో మాట్లాడి మంగళవారం హుటాహుటిన శిలాఫలకాన్ని దేవాలయానికి తెప్పించి యథాస్థానంలో ప్రతిష్ఠించారు.


చెదిరిపోయిన.. చారిత్రక జ్ఞాపకం

వార్త పత్రికలో ప్రచురితమైన కథనం..



## జడ్డీనే...
# అంబులెన్స్



2 లో..

- ఏజెన్సీలో వైద్యం దయనీయం
- ఆదివాసీల చెంతకు చేరని ప్రభుత్వ వైద్యం
- నిండు గర్భిణీని వాగు దాటిస్తున్న ఆదివాసీలు
- విషాద కర ఘటన
- మగబిడ్డకు జన్మనిచ్చిన కోసి

చర్ల ప్రభాతవార్త:
ఆమె.. ఓ నిండు చూలాలు ఒక్కసారిగా పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు హాస్పటల్ తరలించాలని సంకల్పించారు. గ్రామంలో ఎటువంటి వైద్య సదుపాయం లేదు, అందుబాటులో ఆశా వర్కర్స్ కానీ ఏఎన్ఎం కానీ లేరు. అంబులెన్స్ సదుపాయం లేదు. ఏమి చెయ్యాలో అని పాలుపోని స్థితి ఇంతలోనే జోరువాన ఎటువంటి పరిస్థితిలోనైనా ఆమెను హాస్పటల్‌కి తరలించాలనే సంకల్పం. ఇక చేసేది ఏమిలేదు అనుకున్నారు. అనాధిగా వస్తున్న (అంబులెన్స్)కి పనిచెప్పారు. మంచానికి నాలుగు వైపులా తాళ్లూకట్టారు. మధ్యలో ఓ కర్రను అమర్చారు. అందులో గర్భవతిని పడుకోబెట్టారు. ఇక ఆదివాసీ అంబులెన్స్(జడ్డీ)కి పనిచెప్పారు. సుదూర ప్రాంతమైన సత్యనారయణపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించేందుకు ఉపక్రమించారు. కటుంబ సభ్యులు జడ్డీకి అమర్చిన కర్రసాయంతో ఆమెను మోసుకుంటు నడక సాగించారు. ఈ క్రమంలో వాగు సాగుతుంది. అయిన ఎటువంటి ఆందోళన చెందకుండా వాగుదాటించి సురక్షితంగా హాస్పటల్‌కి తరలించారు.



2లో...

మావోయిస్టుల కదలికలపై..

# నిఘా

అంతర్‌రాష్ట్ర సరిహద్దు పోలీసు అధికారుల సమావేశం
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తీసుకోబోయే చర్యలపై దిశానిర్దేశం



16వ పేజీలో...

## పోలీసులకు, మావోయిస్టుల మధ్య
# ఎదురుకాల్పులు

- ఇద్దరు మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో మంగళవారం ఉదయం భద్రతా బలగాలు జరిపిన సంయుక్త ఆపరేషన్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు.

## ఈమౌనం ..
# దేనికి సంకేతం

ఐటిడిఏ పనుల్లో మిస్టరీ ?
రూ.65లక్షల వర్కుల మర్మమేమి
ఓ పక్క నిర్మాణం మరోపక్క నిరర్ధకమంటూ ఆరోపణలు
ఎవరో కావాలని రహదారిని పాడుచేశారంటున్న కాంట్రాక్టర్

అశ్వారావుపేట-ప్రభాతవార్త
కొండతోగుకి లేకలేక ఓ తారురోడ్డు మంజూరయింది. ఇంతకుముందు ఏ ప్రభుత్వాలూ పట్టించుకోకపోతే,



2వ పేజీలో...

శాసనసభ్యులు మెచ్చా.నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధపెట్టి, కల్వర్టులు, ఇత్యాది పనులకు ఇక్కడ రూ.65లక్షల మంజూరు ఇప్పించారు. మల్లాయగూడెం-పండువారిగూడెం ప్రధాన మార్గం

# ఆగిన గోమాతల రవాణా

- ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్
- గీత దాటితే వేటే అన్న ఉన్నతాధికారి

భద్రాచలం ప్రభాతవార్త:
భద్రాచలం ఏజెన్సీ వ్యాప్తంగా కబేళాలకు తరలిపోతున్న గోమాతల "గోస అనే శీర్షిక ద్వారా ప్రభాతవార్త సోమవారం ప్రచురితం అయిన విషయం పాఠకులకు విధితమే. దీనిపై స్పందించిన భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్.. ఇటువంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వారికి సహకరించినా, క్రమశిక్షణ ఉల్లంఘించినా కఠిన చర్యలు

2లో...



వార్త ఎఫెక్ట్

## పరుగుపరుగున ఫలకం ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. రాష్ట్రపతి పర్యటన సమయంలో తాను ఇక్కడ విధుల్లో లేనని, జరిగిన సంఘటనపై తాను విధులలోకి చేరిన వెంటనే టూరిజం అధికారుల అధికారులతో మాట్లాడినా సానుకూలమైన స్పందన రాలేదని అన్నారు. వార్త కథనంతో తక్షణమే టూరిజం రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు స్థానిక టూరిజం మేనేజర్ వామనమూర్తి శిలాఫలకాలను దేవాలయంలోనికి తీసుకుని వచ్చి కార్యనిర్వాహణాధికారి రమాదేవి సమక్షంలో రాష్ట్రపతి ఆవిష్కరించిన శిలాఫలకం ప్రదేశంలో ప్రతిష్టించారు. జరిగిన తప్పిదాన్ని తెలుసుకుని అధికారులు తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టినందుకు ప్రజాప్రతినిధులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని స్వయాన దేశ ప్రథమపౌరురాలు రాష్ట్రపతి



ద్రౌపతిముర్ము సందర్శించిన చారిత్రాత్మక జ్ఞాపకం యధాతథంగా పదిలంగా ఏర్పాటు చేసినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఈ మౌనం దేనికి సంకేతం

(మొదటి పేజీ తరువాయి..)

లో పందువారిగూడెం వైపు వెళుతుంటే, ఎడమ వైపున లోపలున్న గ్రామానికి ఈ సౌకర్యం కల్పించారు. 1160మీటర్ల నిడివితో ఐటిడిఎ ఎగ్రిక్యూట్ చేస్తుండగా, ప్రస్తుతానికి 500 మీటర్ల మేర పని పూర్తయినట్లు కాంట్రాక్టరే ప్రభాతవార్తతో చెప్పారు. ఇంతకీ విషయం ఏమంటే.,ఈ వర్కుకి సంబంధించి తలబాదుకున్నా అర్థంకాని విచిత్ర వాదనలు ఆశ్చర్యపరుస్తున్నాయి. మంగళవారం నాడు స్థానికులు కొందరిచ్చిన సమాచారం మేరకు కొన్ని పత్రికల వారు అక్కడికి వెళ్ళారు. ఓ పక్కన నిర్మిస్తుంటే మరొవైపు రోడ్డు నాశనమవుతున్నదని, ఏమాత్రం ఇందులో నాణ్యత లేదని, ఇంజనీర్లు పట్టించుకోవడం లేదని, ఇలా రకరకాల ఆరోపణలతో సామాజిక మాధ్యమాలు హోరెత్తించాయి. ప్రదేశంలో కనిపించిన సన్నివేశాలూ ఇవే నిజమనిపిస్తున్నాయి. వేసిన తారు లేచిపోయింది. సైడ్‌బరమ్స్ పోతమట్టి వర్షానికి కొట్టుకుపోయింది. పని నాణ్యత ప్రశ్నార్థకంగానే ఉన్నది. నాల్గుకాలాల పాటు సేవలందించాల్సిన ఈ తారు రోడ్డు పురిట్లోనే ఇలా సంధి రోగానికి గురయితే ఎలా అంటూ సహజంగానే స్థానికులు ఆరోపించారు. ఇదీ విషయం. ఐతే ఇందులో ఏం జరిగిందో తెలుసుకోకుండా, అవినీతి మరకలు వేయడం సరికాదు కదా. అందుకనే వివరాల కోసం సంబంధిత ఇంజనీర్లను సంప్రదించేందుకు యత్నించగా, ఒకరు వ్యక్తిగత శుభకార్యంలో ఉండిపోయారు. ఆయనకు స్పందించే అవకాశం లేదు. ఇంకో అధికారి మాత్రం వాట్సాప్‌లో "కరెక్ట్" అని బదులిచ్చారు. అంటే ఆయనకు ప్రభాతవార్త ప్రతినిధి ఫోన్‌నుంచి ఈ దెబ్బతిన్న రోడ్ ఫోటోలను పంపించడం జరిగింది. ఆ ఫోటోలను చూసిన ఆయన, పైవిధంగా జవాబందించారు. అంటే దాని అర్థం ఏమిటో ఎంత ఆలోచించినా బోధ పడలేదు. "నిజమేనండి.,మీరు పంపిన ఫోటోలను చూశాను.,కాంట్రాక్టర్ పని సరిగా చేయలేదు.,మీది కరెక్టే" అని అన్నారా, లేక ఇంకేదైనా ఆయన అభిప్రాయపడ్డారా అనేది ఇతిమిద్ధంగా తెలియలేదు. వారు నోరు విప్పనంత వరకూ "అక్రమం నిజమేనని" పరోక్షంగా అంగీకరించారనుకునే ప్రమాదమున్నది. సరే ఇది ఇలా ఉంటే అసలేం జరిగిందో తెలుసుకునేందుకు సంబంధిత కాంట్రాక్టర్‌ని సంప్రదిస్తే ఇలా అంటున్నారు.

### పని పూర్తికాకుండా పాడయిందనడం సరికాదు : కాంట్రాక్టర్

ఈ రోడ్ వ్యవహారంమీద సంబంధిత కాంట్రాక్టర్ అభిప్రాయాన్నీ తీసుకోవడం జరిగింది. ఆయన ఏమంటారంటే., "దీని పని ఇంకా కొనసాగుతున్నది. పూర్తికాబడిన భాగంలో తారు లేచిపోయినమాట నిజమే. సైడ్‌బరమ్స్ వర్షానికి సహజంగానే కొట్టుకుపోతాయి. వాటిని సరిచేయాల్సి ఉంటుంది. బిటి పరచిన ప్రదేశంమీద డస్ట్ చిమ్మాలి. వర్షం కారణంగా జరగలేదు. తారుపొర అంగుళం మందంతో వేస్తున్నాము. ఒకవేళ ఇందులో నాణ్యత లేకపోతే, రేపొద్దున్న క్వాలిటీకంట్రోల్ వాళ్ళు చెక్ చేస్తే అప్పుడైనా ఇబ్బందే కదా. అందుకని ఇందులో ఎలాంటి తేడాలు ఉండవు. పైగా రెండేళ్లపాటు ఏం జరిగినా మైంటెనెన్స్ మేమే చేయాలి. అందుకోసం లక్షలాది రూపాయల డిపాజిట్లను మేం డిపార్ట్‌మెంట్ వద్ద ఉంచుతాం. పని పూర్తిచేసి, ఎంబి నమోదయి మా డబ్బులు మాకిచ్చి, వర్కుని మేం డిపార్ట్‌మెంట్‌కి స్వాధీన పరచిన తరువాత, ఏదైనా లోపాలు జరిగితే అప్పుడు అక్రమం జరిగినట్లని అంతవరకూ ఇక్కడేదో జరిగిపోయిందని భావిస్తే అది తప్పని., రోడ్డు మీద ఎవరో కావాలని పలుచోట్ల పారతోనో, గునపం తోనో బిటిని లేపేసినట్లు స్పష్టంగా కనిపిస్తున్నది" అంటూ ఆ కాంట్రాక్టర్ తన వాదన వినిపించారు.

### నిర్వహణ ఉన్నదని నిర్లక్ష్యం చేస్తారా ?

ప్రతీ ప్రజాహిత పనుల్లోనూ ఇన్నేళ్ళు మీరు మైంటెనెన్స్ చేయాలని షరతు పెడతారు. అంతమాత్రాన వర్కు చేసేటప్పుడు సరిగా లేకున్నా ఫర్వాలేదని అర్థంకాదు. అంతేకాకుండా ఇప్పుడు ఏదైతే 500 మీటర్ల నిడివిలో పని జరిగిందో దానిలో లోపాలు కనిపిస్తున్నాయి. ఇది చేసేప్పుడు ఇంజనీర్ దగ్గరుండాలి కానీ, ఎలాగూ తరువాత వీళ్ళే వారెంటీలో చేస్తారుకాబట్టి నిర్మాణ దశలో కళ్ళు మూసేసుకుందాం అనుకుంటే కుదరదు. అంతా పనిపూర్తయ్యాక "ప్యాచ్‌వర్కులు" చేస్తామని ఇంజనీర్లు చెప్పగలరా ? మరి మైంటెనెన్స్ అంటే ఇదేగా అర్థం. ప్రభుత్వ పనుల్లో సహజంగా ఎదోఒక లోపం కనిపిస్తుంటుంది. మరి ఇన్నిలక్షల విలువైన కన్స్ యిన్‌మెంట్‌ని ఐటిడిఎ ఇలా వదిలేసి కూర్చుంటే ఇక ప్రజలకు దిక్కెవరు ? చివరిగా ఒక మాట. ఇందులో ఏదో అవినీతి జరిగిందని మేం చెప్పడంలేదు. కంటికి కనిపిస్తున్న దాన్ని గమనించినప్పుడు ఇందులో ఘోరం ఉన్నట్లే భావిస్తారెవరైనా. నిజంగా ఇక్కడ లోపం లేకపోవచ్చు. మరి సంబంధిత ఇంజనీర్ల దృష్టికి వ్యవహారాన్ని తీసుకెళ్ళినప్పుడు, ఇందులో అక్రమమేమీ లేదని, నిజాలు ఇవని, చెప్పనంతవరకూ, వారు మౌనంగా ఉన్నంత వరకు ఐటిడిఎ పనుల్లో భారీ అవినీతి జరిగిందని ఎవరైనా ఆరోపిస్తే, అందులోకూడా న్యాయముంటుందా లేదా ? దీనికి సమాధానం అధికారులు చెప్పాలి. ఐటిడిఎ ప్రాజెక్టాఫీసర్‌కూడా స్పందించాలి. లొసుగులు ఉంటే అంగీకరించాలి. లేకపోతే ఈ ఆరోపణలన్నీ నిజాలు కావనైనా ధృవీకరించాలి. రెండూ చేయకపోతే అనుమానాలు ఇలానే ఉండిపోతాయి.

## జడ్డీనే... అంబులెన్స్

ఇంతకీ ఇదెక్కడ అనుకుంటున్నారా..? తెలంగాణ ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు రాష్ట్రంలోని కొరకట్ పాడు ఆదివాసీ గ్రామం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని బోదెనెల్లి పంచాయతీ పరిధిలోని కొరకట్ పాడు గ్రామానికి చెందిన కట్టం కోసి(20) నిండు గర్భిణీకి పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను సమీపంలో సత్యనారాయణపురం వైద్యశాలకు జడ్డీ కట్టి హస్పటల్‌కి తరలించారు. ఈమెకు ఈనెల 13న డెలివెరీ డేట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఆమెకు ముందుగానే నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు జడ్డీ కట్టి ఆమెను హాస్పటల్‌కి తరలించారు. మొదట బోదెనెల్లి తరలించి అక్కడ నుంచి మ్యాజిక్ సాయంతో సత్యనారాయణపురం వైద్యశాలకు తరలించారు. వైద్య పరిక్షలు నిర్వహించి, బీపీ ఎక్కువగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా హాస్పటల్‌కి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడ చికిత్స పొందుతుంది.

### -పర్యవేక్షణ లోపమా వైద్యశాఖ నిర్లక్షమా..

ఏజన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు వైద్యం అందని ద్రాక్షలా మారింది అనడంలో ఎటువంటి సంకోచం లేదు. వైద్యశాఖలో పనిచేస్తున్న సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించడం లేదన్న దానికి నిదర్శనమే నేటి పరిస్థితి. వర్షకాలం దృష్టిలో ఉంచుకొని గర్భిణీలను డెలివరీకి ముందే సమీపంలోని వైద్యశాలలో ఉంచి చికిత్సలు నిర్వహించాలని, ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అయినా వైద్యశాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇటువంటి పరిస్థితి నెలకొంది. ఏజెన్సీ ప్రాంతంలో ఇటువంటి పరిస్థితులు గతంలో కూడా చోటుచేసుకున్నాయి. అయినా వైద్యశాఖలో కాని స్థానికంగా పనిచేస్తున్న సిబ్బందిలో కానీ ఎటువంటి మార్పులు కనిపించడం లేదు. అటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకీ అభివృద్ధి సాధిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా నేటికి మారుమూల గ్రామాలలో నివసించే ప్రజానికానికి వైద్యం అందని ద్రాక్షలా మిగిలింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆదివాసీలు తమ ప్రాణాలను పణంగా పెట్టి నిండుచూలాలను జట్టీ కట్టి హస్పటల్‌కి తరలించకపోతే ఆమె ప్రాణానికే ముప్పు వాటిల్లేది. ఒక వేళ ఆమెకు అనారోగ్య పరిస్థితి నెలకొని ప్రాణాలకు ప్రమాదం వాటిల్లితే అందుకు బాధ్యులు వైద్యశాఖ అధికారులా సిబ్బందా బాధ్యత వహించేది అనే సందేహం ఇక్కడి ప్రజానీకం మదిలో మొదలిన ప్రశ్న..

### -మగబిడ్డకు జన్మనిచ్చిన కోసి

వైద్యసదుపాయం లేక ఏజెన్సీ ప్రాంతం నుండి వాగులు వంకలు దాటుతూ జడ్డీపై కుటుంబసభ్యుల సహకారంతో సత్యనారాయణపురం పీహెచ్‌సీకు చేరుకున్న కోసి ఆరోగ్యం విషమంగా ఉండడంతో వైద్యాధికారుల సూచనల మేరకు భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఆమెకు వైద్యపరీక్షలు నిర్వహించి బీపీ అధికంగా ఉండడంతో సాయ శక్తులా ప్రయత్నించి ఎట్టకేలకు బీపీ సాధారణ స్థాయికి తీసుకువచ్చారు. అనంతరం కోసి వైద్యుల సహాయంతో 2.5 కేజీల బరువు కలిగిన మగబిడ్డకు సుమారు రాత్రి 9 గంటలకు జన్మనిచ్చింది. అయితే తల్లి ఆరోగ్యం కొంత ఆందోళనకరంగా ఉండడంతో 24 గంటల పాటు ఐసీయూలో ఉంచి అబ్జర్వేషన్ చేయనున్నట్లు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ముదిగొండ రామకృష్ణ తెలియజేశారు.

## మావోయిస్టుల కదలికలపై నిఘా

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం డివిజన్ కేంద్రంగా మంగళవారం తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు చెందిన అధికారులతో ఏఎస్పీ పారితోష్ పంకజ్ ఆధ్వర్యంలో తన కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. వివరాలలోకి వెళితే .. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఐపిఎస్ సూచనల మేరకు భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల పోలీసు అధికారులు, మూడు రాష్ట్రాల సిఆర్పిఎఫ్ 141, 151, 81, 212 బెటాలి యన్ల అధికారులతో అంతర్ రాష్ట్ర సరిహద్దు సమావేశాన్ని నిర్వహించారు. మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి అవసరమైన చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఇటీవల మావోయిస్టుల కదలికలు ములుగు, భద్రాద్రికొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు జిల్లాల అధికారులతో పాటు, ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా రాష్ట్రాలలో మావోయిస్టుల కదలికలు పెరిగా యని, అటువంటి కదలికలపై అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ మావోయిస్టులపై ఉక్కుపాదం అణచివేయాలని ఏఎస్పీ పారితోష్ పంకజ్ తెలియజేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో సరిహద్దు ప్రాంతాల నుండి ఉత్పన్నమయ్యే సమస్యలపై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై సమావేశంనకు వచ్చిన అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఏటూరునాగారం ఏఎస్పి సంకీర్త్ ఐపీఎస్, మణుగూరు డిఎస్పి రాఘవేందర్ రావు, డిఎస్పీలు శంకర్‌రావు, శేఖర్ మడవి, సిఆర్పిఎఫ్ కమాండెంట్ అయోధ్య సిన్హా, ప్రీతి, అజయ్ ప్రతాప్ సింగ్, పీయూష్ తివారిలు, పామేడు సిఐ ప్రదీప్, మారా యి గూడెం సీఐ రాజేంద్ర దివాన్, ఉసూర్ సిఐ వినోద్ ఎక్కా, ఎలిమిడి సీఐ ప్రధాన్, ఎటపాక సిఐ గజేంద్ర కుమార్, ఎస్ఐ పార్థసారధి, భద్రాచలం సబ్ డివిజన్ పోలీస్ సీఐలు రాజగోపాల్, రమేష్, నాగరాజురెడ్డి, ఎస్సైలు మధుప్రసాద్, కేశవరావు, గణేష్, పీవీఎన్ రావు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## ఆగిన గోమాతల రవాణా

తీసుకుంటామని హెచ్చరించినట్లు సమాచారం. దీనితో సోమవారం మొదలుకొని మంగళవారం రాత్రి 9 గంటల వరకు కూడా ఒక్క వాహనం కూడా గోవులను తరలించకపోవడం విశేషం. ఒక్కసారిగా గోమాతలను కబేళాలకు తరలింపు ఆగడంతో ధార్మిక సంఘాలు, జంతు ప్రేమికులు సంతోషం వ్యక్తం చేశారు. అయితే కొంతమంది అధికారులు గోమాతలతో వ్యాపారం చేస్తున్న వారికి ముందస్తు సమాచారం అందించడం వలనే ఒక్క వాహనం కూడా భద్రాచలం మీదుగా పయనించలేదని ఇది ముమ్మాటికి గోమాతలను కబేళాలకు అమ్ముకుని సొమ్ము చేసుకునే నీచులతో కొంతమంది అధికారులకు ఉన్న సంబంధాలలే కారణమన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా ఇటువంటి చర్యలకు ఉపక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని, గీత దాటితే వేటు తప్పదని ఉన్నతాధికారుల హెచ్చరికలు పక్కా పనిచేసినట్లు సమాచారం.

## భద్రాచలంలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

భద్రాచలం, ప్రభాతవార్త :

**-లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో ఆధ్వర్యంలో :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు, మాగంటి రమేష్ బాబులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

**త్రివేణి పాఠశాలలో:** భద్రాచలం త్రివేణి పాఠశాల ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఎంతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ఎందుకు జరుపుకుంటున్నారు అనే విషయాన్ని విద్యార్థులందరికీ ప్రిన్సిపాల్ మంజుల వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమల దేవి, అకాడమిక్ ఇంచార్జి నరేష్, క్యాంపస్ ఇన్చార్జి సందీప్ రెడ్డి, పాల్గొన్నారు.

**-రూపా స్కూల్ ఆధ్వర్యంలో:** స్థానిక రూప్ స్కూల్ నందు గురుపూజోత్సవ కార్యక్రమం రోటరీ క్లబ్ అధ్యక్షురాలు పి.మహలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. భద్రాచలం డివిజన్‌లోని ప్రైవేటు విద్యాసంస్థల నుండి 24 మంది ఉపాధ్యాయులను సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షురాలు మహాలక్ష్మి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎలెక్ట్ బాలాజీ, మాజీ ప్రెసిడెంట్స్ రఫీ, వీరయ్య, మునికేశవ్, బ్రహ్మారెడ్డి, చలపతిరావు, వందవాసు శ్రీనివాసరావు, కోమల స్కూల్ రవికుమార్, జ్యోతి,ప్రగతి,గురుదేవ్ చర్ల నుండి మల్లాది సుబ్రహ్మణ్యం వంటి విద్యాలయాలకు అధ్యాపకులు పాల్గొన్నారు. రూపా స్కూల్ ఇన్చార్జ్ బాబురావు పాల్గొన్నారు.

**-పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో :** స్థానిక ఎస్ఆర్ఎస్ఏ ప్రాథమిక పాఠశాలలో పూర్వ విద్యార్థులు 1983 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు జీ.వీ. ఉపాధ్యాయులు రాధాకృష్ణ, రామూర్తి, భద్రరావును సత్కరించి తమ గురు భక్తి చూపారు.

## రికవరీ చేసిన మొబైల్స్‌ను బాధితులకు అప్పగించిన సీఐ



*కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకున్న ఇద్దరికీ వన్‌టౌన్ సీఐ కరుణాకర్ వారి మొబైల్స్‌ను రికవరీ చేసి అప్పగించారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయిన వారు పోగొట్టుకున్న ఫోన్‌ల వివరాలు అప్‌లోడ్ చేయగా నూతనంగా అందుబాటులోకి వచ్చిన సీఈఆర్ఐ సైట్ ద్వారా మొబైల్స్‌ను రికవరీ చేశారు. ఆ ఫోన్లను వన్‌టౌన్ సీఐ కరుణాకర్ బాధితులు బొమ్మిడి సురేష్, నల్లమోతు బాలకృష్ణలకు అప్పగించారు. ఎవరైనా తమ స్మార్ట్‌ఫోన్లను పోగొట్టుకున్నట్లైతే వారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వెబ్‌సైట్‌లోకి వెళ్లి అందులో పూరినత వివరాలు పొందుపర్చాలని తద్వారా త్వరగా వారి మొబైల్స్‌ను పట్టుకోవడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు ఈ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## కాంట్రాక్ట్ వర్కర్స్ రెగ్యులరైజ్, వేతనాల పెంపుదలకై పోరాడుదాం



*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*

సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్‌ను రెగ్యులరైజ్ చేయాలని, వేతనాలను పెంచాలని ఇఫ్టు జిల్లా కార్యదర్శి జి.రామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ రాష్ట్ర సదస్సు కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. అనంతరం నిర్వహించిన సభలో జి.రామయ్య ప్రసంగిస్తూ.. ఐఎఫ్‌టియు అనేక సంవత్సరాల నుంచి ఉద్యమాలు నిర్వహిస్తూనే ఉన్నదన్నారు. ఢిల్లీ, నాగపూర్, కలకత్తా, హైదరాబాద్ లాంటి నగరాల్లో, వేజ్ బోర్డు సమావేశాలు జరుగుతున్న సమయంలో కూడా ధర్నాలు నిర్వమించి, ఆందోళనా కార్యక్రమాలు చేశామన్నారు. అయినప్పటికీ వేజ్ బోర్డు ఎప్పుడూ కూడా కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్‌ను పట్టించుకోలేదన్నారు. సెప్టెంబర్ 10న చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్, ఇల్లెందులో యాకూబ్ షావలీ అధ్యక్షతన జరుగుతుందని ఆయన అన్నారు. ప్రారంభోపన్యాసం గుమ్మడి నర్సయ్య మాజీ ఎమ్మెల్యే చేస్తారని, ఈ ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, ఐఎఫ్‌టీయు రాష్ట్ర కార్యదర్శి జి.రామయ్య, గోదావరికఖని తోకల రమేష్, సత్తుపల్లి ఏ.వెంకట్‌రెడ్డి, మణుగూర్ మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సతీష్ కొత్తగూడెం రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తరన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్, జిల్లా నాయకులు సి.వై.పుల్లయ్య, కె.శ్రీనివాస్, కంకణాల శ్రీనివాస్, టీ.భాస్కర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*

విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని కెపిఎం స్కూల్ చైర్ పర్సన్ హృదయ మీనాన్ అన్నారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని స్కూల్ చైర్ పర్సన్ హృదయ మీనాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా జీవితంలో ఎదురయ్యే పరీక్షలను ఎదుర్కొనేలా సిద్ధం చేస్తారని, మన బలాలు, బలహీనతలను కనుగొనడంలో సహాయం చేస్తారన్నారు. అందుకే గురువుల సేవలను గౌరవించుకునేలా ఏటా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు. ప్రతి విద్యార్థికి పాఠశాల అనేది ఒక కుటుంబమని, గురువులను తల్లిదండ్రులతో సమానంగా భావించి ఆదర్శనీయులైన గురువలందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఆర్ఐ కామరాజు, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ కొని వృద్ధుడు మృతి

*అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*



గుర్తు తెలియని వాహనం ఢీ కొని వృద్ధుడు మరణించిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని నారంవారిగూడెం సమీప మెట్టమీద డాబా హోటల్స్ సమీపంలో చల్లా సాంబశివరావు(68)ని గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అతను అక్కడికక్కడే మరణించాడు. స్థానికుల సమాచారం మేరకు ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని చిట్టితల్లి అంబులెన్స్ ద్వారా పంచనామా నిమిత్తం తరలించారు

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



*వైరా, సెప్టెంబర్05, ప్రభాతవార్త:*

వైరాలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైరాలోని ఠాగూర్ విద్యాసంస్థల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులులు అర్పించారు. అనంతరం కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ భారత ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైరనమన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, మజీద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కేసీఆర్, పువ్వాడ చిత్రపటాలకు క్షీరాభిషేకం



*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*


ఖమ్మం మున్నేరు వరద ఉధృతి శాశ్వత పరిష్కారం చూపించిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కృషి మేరకు ఖమ్మం మున్నేరుకు ఇరువైపులా ఆర్‌సీసీ వాల్ నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ రూ.690కోట్లు మంజూరు చేసిన సందర్భంగా ఖమ్మం త్రీ టౌన్ పార్టీ ఆధ్వర్యంలో కాల్వొడ్డు మున్నేరు బ్రిడ్జి వద్ద సీఎం కేసీఆర్‌కి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ల చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మున్నేరు ఘటనను స్వయంగా చూసి చలించిన మంత్రి పువ్వాడ అజయ్‌కు కుమార్ విజ్ఞప్తి మేరకు మున్నేరుకు ఇరువైపులా ఆర్ సిసి వాల్ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.690కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రూ.180 కోట్లతో మున్నేరుపై కేబుల్ బ్రిడ్జిను మంజూరు చేయడం ఖమ్మంకే అభివృద్ధి ఐకాన్‌గా నిలువనుందని ఆనందం వ్యక్తం చేశారు. త్రీ టౌన్‌ను విలువైన ప్రాంతంగా మార్చి వన్నె తెచ్చిన మంత్రి పువ్వాడకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాటేటి అరుణ, పసుమర్తి రాంమోహన్, మాజీ కార్పొరేటర్‌లు తోట రామారావు, మాటేటి నాగేశ్వర రావు, పాలడుగు పాపారావు, నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, రుద్రగాని ఉపేందర్, తోట వీరభద్రం, మాటేటి కిరణ్, జాని, మల్లేశం, యాదగిరి, సైదులు, త్రీ టౌన్ ప్రాంత స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





## నేరాలు-దారుణాలు

## కామేపల్లిలో భారీ వర్షం అన్నదాతల్లో వెల్లి విరిసిన ఆనందం



*కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. గత 20రోజులుగా వరుణుడు ముఖం చాటు వేయడంతో పంటలు వడలిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణీ కారణంగా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షం పంటలకు ప్రాణం పోసింది. భారీ వర్షం కురవడంతో రైతులు, వ్యవసాయ కూలీలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వర్షం వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గింది.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం



*కామేపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:*

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా స్ఫూర్తి షటిల్, వాకర్స్ వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, బానోత్ భాస్కర్‌నాయక్, మామునూరి సతీష్‌కుమార్‌లను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 52వ, డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట్‌కుమార్, నర్రా రమేష్, ముత్తయ్య, సుభాహాన్, గోపి, లక్ష్మణ్, రాజేందర్, కోటయ్య, ఉప్పల రమేష్, అజయ్, అకాష పాల్గొన్నారు.

## ఊటుకూరులో ఉపాధ్యాయ దినోత్సవం



*కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం ఊట్కూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణకి మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయుడు ఎం.సోమయాచారిని ప్రధానోపాధ్యాయులు వి. శ్యాంసుందర్, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. వారి కృషి, పట్టుదలను అభినందించారు.

## పాము కాటుకు గురై బాలిక మృతి

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

పాము కాటుకు గురై బాలిక మృతిచెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని కోర్సగూడెం గ్రామానికి చెందిన మొడియం సంధ్యారాణి(14) తండ్రితో కలిసి పొలం పనులకు వెళ్ళింది. ఈ క్రమంలో సంధ్యారాణిని పాము కాటు వేయగా వెంటనే ఆమెను బైక్‌పై అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిశీలించిన వైద్యులు బాలిక పరిస్థితి విషమంగా ఉండటంతో కొత్తగూడెం తీసుకువెళ్ళాలని సూచించగా అక్కడికి తరలిస్తుండగా మార్గమధ్యలో బాలిక మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు.




# సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయుడు

-విద్యావంతుల తయారీలో వారి పాత్ర ఎనలేనిది

-భారతీయ తాత్విక దృక్పధానికి ప్రపంచ దేశాలకు అందించిన గొప్ప వ్యక్తి సర్వేపల్లి

-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):

బూర్గంపహాడ్ మండలం ఎంపీ బంజర గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి నుంచి భారత ప్రథమ పౌరుడు స్థాయికి ఎదిగిన అరుదైన ఘనత సర్వేపల్లి సొంతమన్నారు. రాష్ట్రపతి కంటే తత్వ వేత్తగానే ఆయన ప్రపంచానికి ఎక్కువ పరిచయమయ్యారని అన్నారు. సర్వేపల్లి బాటలోని విద్యారంగాన్ని వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టడమే కాకుండా పెనుమార్పులు చేపట్టిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కుతుంది అన్నారు. అన్ని వర్గాల పేద బిడ్డలకు కార్పొరేట్ విద్యను అందాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ నెలకొల్పిన గురుకులాలు అద్భుత ఫలితాలు సాధిస్తూ దేశానికే రోల్ మోడల్గా నిల్చాయన్నారు. వాటికి వస్తున్న భారీ స్పందన దీనికి నిదర్శనం అని అన్నారు. దీనితో గురుకులాలు ఏటా పెంచుతూ పోతున్నామన్నారు. ఒక్కొక్క విద్యార్థిపై రాష్ట్ర సర్కార్ 1,25,000 ఖర్చు చేస్తుంది అన్నారు. విద్యారంగంలో సీఎం కేసీఆర్ తెచ్చిన గురుకులాలు కొత్త చరిత్రకు నాంది పలికాయని అన్నారు. సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయుడు అని కొనియాడారు. విద్యావంతుల తయారీలో వారి పాత్ర ఎనలేనిది అని కీర్తించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :



సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా దుమ్ముగూడెం మండలంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల, వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో, కస్తూర్బా పాఠశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మల్లెల శ్రీనివాసరావు సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితచరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురం గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :



ఆర్లగూడెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి డా.ఈ.ఉషారాణి ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామంలో మంగళవారం ఉచిత ఆయుర్వేదవైద్యశిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలతో డా.ఉషారాణి మాట్లాడుతూ .. ఆయుర్వేదంలో వివిధ రకాల జబ్బులకు పరిష్కార మార్గాలు ఉన్నాయని, కీళ్ళ వాతం, జ్వరం, మోకాళ్ళనొప్పులు, గ్యాస్ట్రబుల్, అజీర్ణం, చర్మరోగాలు, షుగర్, కిడ్నీలో రాళ్ళు, దగ్గు, జలుబు, ఆయాసం, రక్తహీనత తదితర వ్యాధులకు ఆయుర్వేద మందులు మంచిగా పనిచేస్తాయని ఆమె తెలిపారు. అనంతరం వైద్యశిబిరంలో 80 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.జ్యోతి, పారామెడికల్ సిబ్బంది కే.వీరభద్రరావు, ఈశ్వరి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బట్ట విజయ గాంధీ

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త:



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని నియోజకవర్గ నాయకులు బట్ట విజయ గాంధీ మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువతో సత్కరించారు. ఆయనతోపాటు అనుచరులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామకృష్ణాపురం గ్రామానికి చెందిన భవనం కరుణాకర్రెడ్డి, జానకి దంపతులు వాళ్ళ కుటుంబసభ్యులు ఇచ్చిన నూతన పట్టువస్త్రములు పూలమాలలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు శ్రీముత్యాలమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అధ్యక్షులు చుక్కా గణేష్రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, దుమ్ముగూడెం గ్రామపెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త:

భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో, కళాశాలలో, గురుకులాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. నాగినేనిప్రోలులోని శాంతి విద్యా నికేతన్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ గోడపర్తి రాంబాబు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయనీలు జరీనా బేగం, నాగలక్ష్మిలను విద్యార్థులు శాలువాతో సత్కరించి పూల బొకే అందించారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఉన్నతమైందని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో వారి కృషి ఎనలేనిది. నవ సమాజ నిర్మాణానికి గురువులే వారధులు, అలాంటి గురువులను ప్రతి ఒక్కరు గౌరవించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ క్రమంలో మండల మండల పరిధిలోని మోరంపల్లి బంజర న్యూస్టార్ కాన్వెంట్ నందు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో చిన్నారులు అలరించారు. తరగతి గదులకు వెళ్లి పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థులు ఎంతగానో అలరించారు. వేడుకల్లో భాగంగా స్కూల్లో డాన్స్ ప్రోగ్రాములు, చిన్నారుల చేత విద్యాబోధన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

భద్రాచలం (ప్రభాతవార్త:



గిరిజన సంక్షేమ శాఖలో పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నగదు, ప్రశంస పత్రాలతో సత్కరించడం జరిగిందని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. మంగళవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్ ఆదేశానుసారం విధి నిర్వహణలో ప్రతిభ చూపిన వారికి అవార్డులు బహుకరించడం జరిగిందని అన్నారు. అవార్డులు తీసుకున్న వారిలో ఏసీఎంఒ 1, పిజి హెచ్ఎం 4, జిసిడిఓ 1, ఎఫ్ఎసి హెచ్ఎం 2, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం 4, లెక్చరర్ తెలుగు మెథడాలజీ 1, స్కూల్ అసిస్టెంట్ తెలుగు 4, హిందీ 4, ఇంగ్లీష్ 4, గణితం 4, చికెన్ సైన్స్ 4, బయో సైన్స్ 4, సాంఘిక శాస్త్రం 4, పిడి 4, పీఈటీ 3, తెలుగు పండిత్ 4, హిందీ పండిత్ 3, ఎస్జీటీ 10, ఎస్సిఆర్పి 4, సిఆర్టి 7, కుక్ 3, కామాటి 3, వాచ్మెన్ 3లు అవార్డులు పొందిన వారిలో ఉన్నారని ఆమె తెలిపారు.

## వార్త ఎఫెక్ట్

-ఆగిన గోమాతల రవాణా

-ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్

-గీత దాటితే వేటే అన్న ఉన్నతాధికారి

భద్రాచలం (ప్రభాతవార్త:

భద్రాచలం ఏజెన్సీ వ్యాప్తంగా కబేలాకు తరలిపోతున్న గోమాతల "ఘోష" అనే శీర్షిక ద్వారా ప్రభాతవార్త సోమవారం ప్రచురితం అయిన విషయం పాఠకులకు విధితమే. దీనిపై స్పందించిన భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్ ఐపీఎస్ తన పరిధిలోని పోలీసు శాఖ సిబ్బందికి ఎటువంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వారికి సహకరించిన, క్రమశిక్షణ ఉల్లంఘించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు సమాచారం. దీనితో సోమవారం మొదలుకొని మంగళవారం రాత్రి 9 గంటల వరకు కూడా ఒక్క వాహనం కూడా గోవులను తరలించకపోవడం విశేషం. ఒక్కసారిగా గోమాతలను కబేలాకు తరలింపు ఆగడంతో ధార్మిక సంఘాలు, జంతు ప్రేమికులు సంతోషం వ్యక్తం చేశారు. అయితే కొంతమంది అధికారులు గోమాతలతో వ్యాపారం చేస్తున్న వారికి ముందస్తు సమాచారం అందించడం వలనే ఒక్క వాహనం కూడా భద్రాచలం మీదుగా పయనించలేదని ఇది ముమ్మాటికి గోమాతలను కబేలాకు అమ్ముకుని సొమ్ము చేసుకునే నీచులతో కొంతమంది అధికారులకు ఉన్న సంబంధాలు అనుమానం వ్యక్తం చేస్తుంది. ఏది ఏమైనా ఇటువంటి చర్యలకు ఉపక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని, గీత దాటితే వేటు తప్పదని ఉన్నతాధికారుల హెచ్చరికలు పక్క పనిచేసినట్లు సమాచారం.

# గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పించుకోవాలి

### అఖిలపక్ష పార్టీలతో సిఐ సమావేశం

*ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 05*

ఎన్నికలు రానున్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణం కల్పించుకోవాలని, రెచ్చగొట్టే విధంగా విద్రోహ చర్యలకు పాల్పడవదనదని మధిర సిఐ వసంతకుమార్ అన్నారు. మంగళవారం బోనకల్ పోలీసు స్టేషన్‌లో అన్ని అఖిలపక్ష పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్నటువంటి అసాంఘిక కార్యక్రమాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టకూడదని ఆ పోస్టులు పెట్టే వారిని అన్ని పార్టీనాయకులు ఆపే విధంగా



కృషి చేయాలన్నారు. ఫోనులో ఎటువంటి విషయాలు మాట్లాడినా పోలీసు వారికి అన్ని విషయాలు తెలుస్తాయని, కాబట్టి అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. 1957 నుంచి అన్ని నేర చరిత్రలకు సంబంధించి రికార్డులు అన్ని గ్రామాలకు సంబంధించి పోలీసు కేసులు తమ దగ్గర పొందుపరిచి ఉన్నాయన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పించుకోవాలన్నారు. రెచ్చకొట్టే విధంగా విద్రోహ చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలకు బాధ్యులు అవుతారని అన్నారు. అందరూ నాయకులు సహకరించాలని సిఐ వసంతకుమార్ కోరారు. అందుకు అన్ని పార్టీలు నాయకులు సహకరిఆస్తమని హామీ ఇచ్చారు. గ్రామాల్లో పోలీసు వారు సమావేశాలు పెట్టి ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పాలని కోరారు. నాయకులకంటే యువకులే వాట్సాప్ గ్రూపులో రెచ్చగొట్టే విధంగా తయారు అయ్యారని, అలా రెచ్చగొడితే యువకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బండారు సాయికుమార్, బోనకల్ మండలంలోని అఖిల పక్ష పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# చక్కనిసమాజాన్ని నిర్మించేవాడే అధ్యాపకుడు: జిల్లా పరిషత్‌చైర్మన్

*మధిర, సెప్టెంబర్5ప్రభాతవార్త*

దేశభవిష్యత్‌కు దోహదపడే మానవవనరులను తయారుచేసే బాద్యతతో పాటు సామాజికబాద్యతలను తల్లితండ్రుల తరువాత నేర్పేవాడే ఉపాధ్యాయుడని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాలకమల్‌రాజ్ పేర్కొన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జయదాస్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు.



విద్యార్థులు ప్రాశ్చాత్యనాగరికతకు ఆకర్షితులు కాకుండా దేశ సంస్కృతిసాంప్రదాయాలను తల్లితండ్రులను, అధ్యాపకులను గౌరవిస్తూ భావిభారతపౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే కళాశాలలో అధ్యాపకులు విద్యాభోదనలో, మెరుగైన రిజల్ట్స్ సాధించేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. ఇప్పటికే మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబందించి విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతుల తో కూడిన భవననిర్మాణానికి రాష్ట్ర వైద్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిలకు స్వయంగా తాను విన్నవించడం దానికి వారు సానుకూలంగా స్పందించడం జరిగిందని, త్వరలోనే వీటికి సంబందించిన అనుమతులు వచ్చే అవకాశం ఉన్నదని లింగాల తెలిపారు. .కళాశాల ప్రిన్సిపాల్ బి.జయదాసును అధ్యాపకులతో కలిసి సన్మానించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీవిద్యార్థులు, పూర్వవిద్యార్థుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# 'భరత్'లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

*మధిర, సెప్టెంబర్5ప్రభాతవార్త*

విద్యార్థుల్లో దాగి ప్రతిభను, సృజనాత్మకతను వెలికితీసి ఉన్నతస్థాయిలోకి ఎదిగేలా దోహదపడే వారే ఉపాధ్యాయుడని భరత్ విద్యాసంస్థల అధినేత శీలంవెంకటరెడ్డి, విద్యాలత అన్నారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం విద్యాసంస్థలు కళాశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. డా.సర్వేపల్లిరాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళుల ర్పించారు. గురువులేని విద్యసువాసనలేని పుష్పంలాం టిదని, తల్లితండ్రుల తరువాత గురువులకే అంతటి గౌరవం ఉంటుందని అన్నారు. గురువుభోధించే మంచిని గ్రహించి సామాజానికి తల్లితండ్రులకు పేరుతీసుకువచ్చే మంచి భావిభారతపౌరులుగా ఎదగాలని ఉపాధ్యాయునిగా ఉన్నతశిఖరాలను అధిరోహించిన డా.సర్వేపల్లిరాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. విద్యార్థులకు డిబేట్, వ్యాసరచన పోటీలను నిర్వహించి ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులను అందచేసారు. విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు ఆయనను, కరస్పాం డెంట్ విద్యాల



తను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్ జింకలకోటేశ్వరరావు, డీన్ రవీందర్‌రెడ్డి, ఉమా, స్రవంతి, అజీమ్, నాగరాజు, పాషా, గణేష్, త్రివేణి, స్నేహిత, శశికళ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రఉత్తమ ఉపాధ్యాయునికి అభినందనలు

*మధిర, సెప్టెంబర్5ప్రభాతవార్త*

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన మధిర మండలం దేశినేనిపాలెంకు చెందిన ఆవులరాంబాబు మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన వేడుకల్లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నుండి అవార్డునుఅందుకున్నారు. సకుటుంబంతో ఈకార్యక్రమానికి హాజరైన రాంబాబు కుటుంబం అనంతరం ప్రత్యేకంగా విద్యామంత్రిని కలిశారు. ఈమె వీరికి ప్రత్యేక అభినందనలు తెలిపనట్లు రాంబాబు తెలిపారు. కాగా గణిత శాస్త్రంలో మెరుగైన విద్యాపాఠవాలను విద్యార్థులకు



అందిస్తున్న రాంబాబుకు మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు జవ్వాజి ఆనందరావుతో పాటు పరిధిలోని ఉపాధ్యాయసంఘాలు అభినందనలు తెలిపాయి. అలాగే జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన మడుపల్లి ఉన్నతపాఠశాల ఇంఛార్జ్ హెచ్ఎం కోలాపద్మావతికి పాఠశాలకు చెందిన సీనియర్ ఉపాధ్యాయులు బూసాకోటేశ్వరరావుతో పాటు పిఆర్‌టియు సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.

### సాయిస్ఫూర్తిలో ఉపాధ్యాయ దినోత్సవం

*సత్తుపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*

భారత దేశ ద్వితీయ రాష్ట్రపతిగా సేవలందించిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా మంగళవార ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. బి. గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ డా. వి. శేషారత్న కుమారి ఆధ్వర్యంలో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త, హెట్రో డ్రగ్ అధినేత, రాజ్య సభ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా. బండి పార్థసారథిరెడ్డి, విపాసన ట్రస్టు చైర్మన్ డా. బండి అన్విదలు విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, క ళాశాల డైరెక్టర్ డా. చెన్నుపాటి విజయ్ కుమార్‌లు కళాశాల చీఫ్ కౌన్సిలర్ కోటగిరి వెంకట జౌహన్, కళాశాల సైన్స్ అండ్ హ్యూమనిటీస్ విభాగాధిపతి డా. షేక్ మీరా సాహెబ్‌లను



శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని ఇంజనీరింగ్ బ్రాంచ్‌ల విభా గాధిపతులు, కళాశాల పేకల్టీస్ మెంబర్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన ఆవుల



*ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 05*

మధిర మండలం దేశినేని పాలెం గ్రామానికి చెందిన ఆవుల రాంబాబు హైదరాబాద్‌లో రవీంద్రభారతిలో ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు మంగళవారం అందుకున్నారు. బోనకల్ మండలం రాపల్లిలో గణితం (ఎస్ఎ) ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రాంబాబు స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డును విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, హోంమంత్రి మహమూద్‌ఆలీ చేతుల మీదుగా స్వీకరించారు. ఖమ్మం జిల్లా నుంచి రాంబాబు ఒక్కరే అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఇఓ ఇందిరా జ్యోతి, బోనకల్ మండల ఉపాధ్యాయయులు, బంధువులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

## నేటి విద్యార్థులే రేపటి ఉపాధ్యాయులు



*ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 05*

నేటి విద్యార్థులే రేపటి ఉపాధ్యాయులు కావాలని ఆళ్లపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు అన్నారు. కూరకుల వెంకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా సెల్ఫ్ గవర్నమెంట్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మంచి ఆలోచనతో ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి సర్వేపల్లి రాధాకృష్ణ కావాలని, క్రమశిక్షణకు మారుపేరుగా ఉండి ప్రతి విద్యార్థి చైతన్యంతో ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఇటి మాధవరావు, ఉపాధ్యాయులు నీలు సుభాని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన ఎఎంసి కార్యదర్శి



*మధిర, సెప్టెంబర్5ప్రభాతవార్త*

మధిర వ్యవసాయ కమిటి ప్రత్యేక శ్రేణి కార్యదర్శిగా కూర చంద్రశేఖర్ మంగళవారం బాద్యతలను స్వీకరించారు. ఎఎంసి ఛైర్మన్ బంధం శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన అనంతరం సిబ్బం దితో సమావేశమయ్యారు. విధుల్లో చేరిన కార్యదర్శికి సూపర్‌వైజర్ దినేష్‌కుమార్, జగదీష్‌కుమార్ పలువురు అభినందనలు తెలిపారు.

## 7న వ్యవసాయ మార్కెట్ బంద్

*మహబూబాబాద్, సెప్టెంబర్05, ప్రభాతవార్త*

ఈ నెల 7న గోకులాష్టమి సందర్భంగా మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌యార్డు బంద్‌చేస్తారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్ మంగళవారం పెర్కొన్నాడు. రైతు సోదరులు గమనించి మార్కెట్‌కు సరుకు తీసుకరావోద్దని తెలిపారు.




# పాల్వంచలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*

ప్రజలను కేవలం ఓట్లు వేసే మర యంత్రాలుగా చూడటం ఎంత వరకు న్యాయమని, పాల్వంచలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రాకామేష్ అన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం పాల్వంచ మండలం మొండికట్ట గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. పాల్వంచ పట్టణం, మండలంలో ప్రజలకు కనీస సౌకర్యాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక తండాల్లో తాను పర్యటించినప్పుడు వీధి దీపాల సంగతి పక్కన పెడితే ఇళ్లల్లో విద్యుత్ సౌకర్యాలు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ప్రజలు అనారోగ్యాల బారినపడి ఆస్పత్రులకు వెళ్లాలంటే కనీసం అంబులెన్స్ సౌకర్యం కూడా లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, కేతిని కుమారి, యెర్రంశెట్టి రాజేశ్వరి, మంజుల పాల్గొన్నారు.



## మున్నూరుకాపు సేవా సంఘం సమావేశం

*పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండలం జగన్నాథపురంలోని పెద్దమ్మతల్లి ఆలయం సమీపంలో ఉన్న జగదాంబ ఫంక్షన్ హాల్‌లో పాల్వంచ మండల మున్నూరుకాపు సేవా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సుమారు 80 మంది మున్నూరు కాపు సోదరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు కుల పెద్దలు ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, శ్రావణపు లక్ష్మణస్వామి, గంధం పెద్ద రామయ్య, వీసంశెట్టి శ్రీనివాసరావు, గంధం వెంగళరావు, ఏలిక వెంకట్రావ్, లక్ష్మణరావు సేమక్షంలో మండల కమిటీని ఏకగ్రీవంగా తీర్మానించారు. అధ్యక్షుడిగా అడపాల వెంగళరావు, ఉపాధ్యక్షులుగా సుంకర రంగారావు, బాదర్ల జోషికుమార్, ప్రధాన కార్యదర్శిగా గంధం నరసింహారావు, ధర్మపురి ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా బోగి లక్ష్మయ్య, సభ్యులు చల్ల వెంకన్న, రామిశెట్టి లక్ష్మణ్, పూజల ప్రసాద్, గంధం సతీష్, బలగం హేనుమంతయ్య, కొండపల్లి నాగేశ్వరరావు, తోట నాగేశ్వరరావులు ఉన్నారు.

## గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడిగా చింతలచెర్వు శ్రీనివాస్

*పాల్వంచ, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*





పాల్వంచలోని వర్తక సంఘం భవనంలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో జరిగిన పాల్వంచ గణేష్ ఉత్సవ సమితి సన్నాహక సమావేశంలో పాల్వంచ గణేష్ ఉత్సవ సేమితి అధ్యక్షడిగా చింతలచెర్వు శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా భీమాల్‌జైన్ కుమార్, వింజమూరి మురళీకృష్ణమాచార్యులు, గడిదేశి వెంకటేశ్వర్లు, లింబా నాయక్‌లను కార్యదర్శిగా తేజావత్ రాములు నాయక్, భూక్యా మోహన్, రవి నాయక్, ధరావత్ సురేష్‌లను ఎన్నుకున్నారు. కోశాధికారిగా రేపాక రమేష్, అహ్వాన కమిటీ కన్వీనర్‌గా అలువాల సందీప్, పసుమర్తి రాములను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వినాయక చవితి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకునే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కటికాల రంజిత్‌కుమార్, గంగపురి దుర్గాప్రసాద్, ప్రవీణ్, లటిటన మురళీ, ఎం.శ్రీనివాస్, సీతా, లక్ష్మీలు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి

*జూలూరుపాడు, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*

గురుపూజోత్సవం సందర్భంగా మండలంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని నిర్వహించారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో రాధాకృష్ణన్‌కు ఘన నివాళులర్పించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయ బృందాలను పలువురు శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. స్థానిక సాయి ఎక్‌నసలెంట్ పాఠశాలలో హుస్సేన్ దంపతులను సత్కరించారు. ఎంఈవో వెంకట్, రామిశెట్టి శ్రీనివాసరావు, ధరావత్ భాస్కర్, శివకుమారి, అనూష, అనీత, దుర్గాభవాని, సంధ్య పాల్గొన్నారు.

## సమాజంలోని ప్రతీ ఒక్కరినీ తీర్చిదిద్దే మహోన్నతులే ఉపాధ్యాయులు : కొత్వాల

*పాల్వంచ, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



సమాజంలోని ప్రతీ ఒక్కరినీ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే మహోన్నతులే గురువులని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. టీటీడీ కల్యాణ మంటపం వద్ద మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం బొల్లోరుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కొత్వాల శాలువ కప్పి సత్కరించారు. ఉపాధ్యాయ వృత్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, హెచ్‌ఎం రాజమొగిలి, చారీ, వెంకటేశ్వర్లు, కొప్పరపు రాము, కందుకూరి రాము, చారుగొండ్ల వెంకటేశ్వర్లు, ముక్తేవి రంగమ్మ, బండి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*జూలూరుపాడు, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



స్థానిక ఫెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులయ్యారు. తోటి విద్యార్థులకు వారు పాఠాలు బోధించారు. ప్రతిభ కనపర్చిన వారికి బహుమతులు అందించారు. అదే విధంగా ఈ నెల 7వ తేదీన జరిగే కృష్ణాష్టమి పండుగ సందర్భంగా పాఠశాలలో ముందస్తుగా వేడుకలు జరిపించారు. అమ్మాయిలకు గోపికలుగా తయారు చేయించారు. బాలురను కృష్ణుడిగా వేషదారణ చేశారు. పిల్లలంతా ఆడిపాడారు. పండుగ వాతావరణం నెలకొంది. ఎంఈవో వెంకట్, జూలూరుపాడు కాంప్లెక్స్ హెచ్‌ఎం రామిశెట్టి శ్రీనివాసరావు, టీచర్లు గీత, విజయలక్ష్మీ, పద్మ, స్వర్ణ, భాస్కర్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్‌కు బయోడేటా అందించిన ఎడవల్లి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ స్టీరింగ్ కమిటీ చైర్మన్ కే.మురళీధర్‌ను టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం కోసం వివరించి తన బయోడేటా ఫారంని అందజేశారు.

## గిరిజన గురుకుల సెక్రటరీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న రవి

*పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*




కిన్నెరసాని గురుకుల పాఠశాలలో తన సేవలను అందించి గిరిజన ప్రాంత విద్యార్థులకు గణితంలో అనేక మెలకువలను నేర్పించి సొంతగా ఫజిల్స్‌ను, మ్యాథ్స్ గేమ్స్‌లను సొంత ఖర్చుతో తయారు చేసి పాఠశాల విద్యార్థులకు సొంతగా అందించి వారికి గణితంపై మక్కువను పెంపొందించడం జరిగింది. మూడు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చినా వాటిని కాదని ఉపాధ్యాయ వృత్తిపై చిన్ననాటి నుంచి గణితంపై ఇష్టం ఉండటంతో ఉపాధ్యాయ వృత్తిలో 2018లో జిల్లా కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాలల్లో చేరినప్పటి నుంచి గిరిజన మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులకు గణితం అంటే మక్కువ పెంచుకునేలా చేసి అనేక రంగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను కనపరుస్తున్నందుకు గాను ఇస్లావత్ రవి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఉతనతమ ఉపాధ్యాయ పురస్కారంను గిరిజన గురుకుల సెక్రటరీ నవీన్ నికోలస్ చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు.

## కలెక్టర్‌కు ఎస్టిమేట్లు పంపిణీ

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



మండలంలోని శ్రీనగర్ కాలనీ పంచాయతీలో కొత్తగూడెం మున్సిపల్ డ్రైనేజీ నీరు రావడం వల్ల ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సీఎం కేసీఆర్‌కు శ్రీనగర్‌కాలనీ ఉప సర్పంచ్ లగడపాటిరమేష్‌చంద్ విన్నవించారు. దీంతో ఆయన స్పందించి రూ.50 లక్షలు మంజూరు చేశారు. ఆ ఎస్టిమేషన్ కాపీలను మంగళవారం ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్ జిల్లా కలెక్టర్ ప్రియాంకను కలిసి అందించారు.

## వంటగ్యాస్ పొదుపై అవగాహన

*పాల్వంచ, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*

హెచ్‌పీ గ్యాస్ ఆఫీస్ మేనేజర్ లక్ష్మీనారాయణ, ఆఫీస్ సిబ్బంది కలిసి కిన్నెరసాని గ్రామం బస్టాండ్ సెంటర్‌లో గ్యాస్ పొదుపుగా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలు జరగకుండా పాటించాల్సిన విషయాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీర కుమారి, సెక్రటరీ అనీల్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# బొగ్గుగనుల్లో సేఫ్టీలో డీజీఎండీ నిర్లక్ష్య వైఖరిపై పోరాటం : బీఎంఎస్

**- కాంట్రాక్టు కార్మికులకు కూడా పీఎల్ఆర్ బోనస్ చెల్లించాలని ఆందోళన**



*కొత్తగూడెం, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:* బొగ్గుగనుల్లో సేఫ్టీలో డీజీఎండీ నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని, కాంట్రాక్టు కార్మికులకు కూడా పీఎల్ఆర్ బోనస్ చెల్లించాలని బీఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. రెండురోజుల పాటు అనగా ఈ నెల 4వ తేదీన సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 9.30 వరకు అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ బీఎంఎస్ పదాధికారుల సమావేశం జరిగింది. ఆయా కంపెనీల ప్రధాన కార్యదర్శులతో ఎమ్మెల్యే హాస్టల్, నాగపూర్‌లో టీకేశ్వర్ రాథోడ్ అధ్యక్షతన జరిగింది. బీఎంఎస్ జాతీయ నాయకుడు కే.లక్ష్మారెడ్డి, బొగ్గు పరిశ్రమల ఇంచార్జి మార్గదర్శనంలో సుధీర్ గరుడే ప్రధాన కార్యదర్శి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ్ నాయక్, పవన్‌కుమార్‌లు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని బొగ్గు పరిశ్రమల్లో బీఎంఎస్ మెంబర్షిప్‌పై సమీక్ష జరిగింది. అత్యధిక సభ్యత్వం చేయాలని నిర్ణయించారు. బొగ్గు గనుల్లో కార్మికుల భద్రత సేఫ్టీ విషయంలో యాజమాన్యం భద్రత సూత్రాల అమలులో నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా పరిగణిస్తూ, దేశ వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో భద్రత ఉల్లంఘనపై సంబంధిత కంపెనీ యాజమాన్యానికి, డీజీఎంఎస్‌కు మెమోరాండం సమర్పించాలని నిర్ణయించారని చెప్పారు.

## డయల్ యువర్ ఎస్పీ ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎస్పీ

*కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని స్థానిక ఎస్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పాల్గొని మొత్తం 17 మంది బాధితులు తమ సమస్యలు, ఫిర్యాదులను తెలపవడానికి ఎస్పీకి సంప్రదించారు. ఇందులో భాగంగా భూ తగాదాలకు సంబంధించి 4, వ్యక్తిగత విషయాలకు సంబంధించి 9, సాధారణ సమస్యలు 3, చీటింగ్ కేసులకు సంబంధించి 1 ఫిర్యాదు, సమస్యలను తెలుసుకోవడం జరిగిందని, వెంటనే సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేశామని అన్నారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థికసాయం

*కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఈ ఏడాది మే నెలలో గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు కుటుంబానికి మంగళవారం జిల్లా ఎస్పీ వినీత్ తన కార్యాలయంలో రూ.8 లక్షలు చెక్కును అందించారు. భద్రతా విభాగం నుంచి ఈ నగదును వారి కుటుంబానికి అందజేసినట్లు చెప్పారు. పోలీస్‌శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, కార్యాలయం సూపరింటెండెంట్ సత్యవతి, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు యాకోబు, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గడపగడపకు కాంగ్రెస్ యాత్ర

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి అన్నారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని సంజయ్‌నగర్ పంచాయతీలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధజష్టానం ఇచ్చిన హామీలను రైతులకు, యువతకు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచి వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రమ్మ, పూనెం శ్రీనివాస్, గౌస్ భాయ్, భావ్‌సింగ్, మతిన్, బొమ్మగాని భాస్కర్, ఆయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న మోటార్ మెకానిక్ ట్రైనీ రాత పరీక్ష

*కొత్తగూడెం, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్ ద్వారా ప్రకటించిన మోటార్ మెకానిక్ ట్రైనీ, కేటగిరి 1 ఉద్యోగాలకు గాను ధరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు ఈ నెల 17వ తేదీన మద్యాహ్నం 2 గంటల నుంచి 3.30 గంటల వరకు స్థానిక మహిళా డిగ్రీ కాలేజీలో రాత పరీక్ష నిర్వహించనున్నట్లు జీఎం పర్సనల్ బసవయ్య తెలిపారు. వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు హాల్‌టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని అన్నారు. ఈ పరీక్ష పూర్తిగా మెరిట్‌పై ఆధారపడి ఉంటుందని, దళారులను నమ్మి ఎవరూ మోసపోవద్దని చెప్పారు.

## మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో గురుపూజోత్సవం

*పాల్వంచ, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఉపాధ్యాయులకు క్రీడలు నిర్వహించారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. హెచ్‌ఎం చందు, పీడీ డాక్టర్ వీరు నాయక్, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శంకర్, లక్ష్మీపతిరావు, శ్రీనివాసరావు, సతీష్‌కుమార్, భగవాన్‌దాస్, నాగు, పద్మావతి, సురేష్, వెంకన్న, కోటేశ్వరరావు, బిక్షమయ్య, వీరన్న, పురుషోత్తం, పాపయ్య, భారతి, భద్రు, రవి, రాంబాబు, రామకృష్ణ, మణికుమార్, భాస్కర్, నాగరాజు, వీరన్నలు పాల్గొన్నారు.




## త్రివేణిలో ఘనంగా గురుపూజోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



మండలంలోని స్థానిక త్రివేణి పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌సింగ్ మాట్లాడుతూ... విద్యార్థుల్లోని చీకటిని తొలగించి వెలుగువైపు తీసుకొని వెళ్లే వారే గురువు అని, భవితరాలకు తీరినచదిద్దడంలో గురువు పాత్ర అనిర్వచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌సింగ్, క్యాంపస్ ఇంచార్జి శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా టీచర్స్ డే

*చుంచుపల్లి, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



చుంచుపల్లి మండల ఆరనయవైశ్య సంఘం తరపున టీచర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎందరో భావితరాలకు విద్యార్థులుగా తీర్చిదిద్ది వారి జీవితాల్లో వెలుగులు నింపి డాక్టర్లను, ఇంజనీర్లను సైంటిస్టులు గాను మరీ అన్ని రంగాల్లో రాణించిన ప్రతీ ఒక్క విద్యార్థిని తీర్చిదిద్దిన ఘనత ఉపాధ్యాయులదేనని కొనియాడారు. టీచర్ వారణాసి వెంకటేశ్వర్లు దంపతులకు శాలువ కప్పి సత్కరించారు.



## అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి స్థలాలను ఇప్పించాలని వినతి

*చుంచుపల్లి, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*

మండలంలోని బాబూక్యాంప్, ఎన్‌కేనగర్ పంచాయతీల్లో నూతనంగా అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మించేందుకు ఖాళీ స్థలాలను ఇప్పించాలని ఎంపీపీ బదావత్ శాంతి కోరారు. జెడ్పీ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన జెడ్పీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కలెకనఓటర్‌నుర ఆమె మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన భవన నిర్మాణాలకు జెడ్పీ నిధుల నుంచి ఎన్‌కేనగర్ పంచాయతీకి రూ.13 లక్షలు, బాబూక్యాంప్ పంచాయతీకి రూ.13 లక్షలు మంజూరయ్యాయని, కావున వాటీ నిర్మిణానికి తగిన స్థలాలను చూపించాలని కోరారు.

# డ్రైనేజీల నిర్మాణం మూనాళ్ల ముచ్చటేనా..

- నాసిరకంగా నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణాలు
- పర్యవేక్షణ లేని మండల అధికారులు
- వర్షం వస్తేనే క్లోరినేసన్.. లేకుంటే అంతే సంగతి
- మమ్ములను అనే వారు లేరు అంటున్న కాంట్రాక్టర్లు
- అడపా దడపా పనులు సాగిస్తూ సొమ్ముచేసుకునే పనిలో పడిన కాంట్రాక్టర్లు





**పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**
పాల్వంచ మండలంలోని నాసిరకంగా డ్రైనేజీ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు మాత్రం నిద్రావస్థలో మునుకుతున్నారని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే నాసిరకంగా డ్రైనేజీ నిర్మిస్తున్నారని పలు విమర్శలు తావి స్తున్నాయి. చిన్నపాటి వర్షాలకు కూడా కొట్టుకు పో తున్నాయి. అంటే డ్రైనేజీ నిర్మాణాలు ఎంత పటిష్టంగా చేపడు తున్నారో అర్ధమవుతుంది. ఇదంతా అధికారుల అండతోనే జరుగుతున్నాయని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. పాల్వంచ మండలంలోని నిర్మిస్తున్న ఓ డ్రైనేజీ నిర్మాణం చూస్తే కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. నాసిరకం సిమెంట్, ఇసుక, కంకర వాడుతూఅడపా దడపా పనిచేసి డబ్బులు పోగేసుకునే పనిలో పాల్వంచ మండల కాంట్రాక్టర్స్ ఉన్నారని ప్రజలు చర్చించు కుంటున్నారు. ఇవి ప్రజల కోసం నిర్మిస్తు న్నారా లేక కాంట్రాక్టర్స్ కోసమా.? అని పలు అను మానాలకు దారితీస్తుంది. ఇందుకు కారణం ముడు పులే అని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొన్న కురిసిన వర్షా లకు నాగారం చెక్‌డానయం కొట్టు కుపోవడం కోట్ల రూపాయల ప్రభు త్వ ధనం దుర్వినియోగం అవడం ఇందుకు కారణాలు నాసిరకంగా నిర్మించడం అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం వల్లే జరిగిందని, స్వయంగా స్థానిక ఎమ్మెల్యేనయ వనమా స్పందించి సదరు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఉన్న తాధికారులను కోరారు. అయినప్పటికీ ఎమ్మెల్యే మాటలు బేఖాతరు చేస్తూ ఇదే తరహాలో మండలంలో డ్రైనేజీ మొదలు పలు నిర్మాణ పనులు జరుగుతున్నాయని ప్రజలు చర్చించుకుం టున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీల పటిష్టం కోసం తగు చర్యలు తీసుకొని సదరు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని పాల్వంచ మండల ప్రజలు కోరుతున్నారు.

# చేసిన అభివృద్ధే మళ్లీ అధికారాన్ని ఇస్తుంది

- మండలంలో సుడిగాలి పర్యటన చేసిన మెచ్చ
- సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే
- గజమాలతో ఘనంగా సన్మానించిన నాయకత్వం



**చంద్రుగొండ, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**
అధికార పార్టీ చేసిన అభివృద్ధి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు మళ్లీ అధికారం పార్టీ టీఆర్‌ఎస్‌కు ప్రజలు పట్టం కట్టి తీరుతారంటూ ఎమ్మెల్యే మెచ్చ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి కథథలు చెప్తూ ఓట్లు అడుక్కునేందుకు మీ వద్దకు వసానతరు అలాంటి గారడీ మాటలు నమ్మకుండా మరొకసారి నన్నే గెలిపిస్తే ఇపనపటికే మండలాన్ని కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు వివిధ సంక్షేమ పథకాలతో ప్రజలను ఆదుకుంటూ మండలాన్ని అభివృద్ధి చేశాను. మరింత అభివృద్ధి చెందాలంటే ఒక్క బీఆర్‌ఎస్ పార్టీకి సాధ్యమని మండలంలో పోసిన సీసీ రోడ్లను ప్రారంభించే సందర్భంగా మండలానికి వచ్చిన నాపై చూపిన మీ అభిమానాన్ని చూస్తే మళ్లీ తప్పకుండా ఎమ్మెల్యేగా నన్నే గెలిపిస్తారని నమ్మకం కలుగుతుందని అన్నారు. మంగళవారం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే మెచ్చాకు అపూర్వ ఘన స్వాగతం దక్కింది. మండల పొలిమేర మద్దుకూరు గ్రామ శివారు శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిన ఆయనపై అభిమా నులు పూలవర్షం కురిపించి స్వాగతం పలికినారు ముందుకు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మెచ్చ నాగేశ్వరరావు మండలంలో అడుగుపెట్టిన మెచ్చకు అడుగడుగునా హారతులు స్వాగతాలు, పుష్ప గుచ్చాలతో స్వాగతాలు పలుకూతూ వారి అభిమానాన్ని చాటుకున్నారు. మద్దుకూరులో మొదలై దామరచర్ల సీసీ రోడ్లు ప్రారంభం అయ్యన్నపాలెం చంద్రుగొండ, తిప్పనపల్లి, రేపల్లెవాడ, తుంగారం, గానుగపాడు, రావికంపాడు గ్రామాల్లో సీసీ రోడ్లతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావుకు మండలంలో గజమాలతో ఘనంగా సన్మానించి డీజే డబ్బులు సాంగ్స్ కృత కార్యక్రమాలు గిరిజనుల ఆచారాల దుస్తులతో స్వాగతాలు ఊరేగించారు. అవి గమనించిన ఎమ్మెల్యే మండల నాయకత్వంపై శభాష్ అంటూ ప్రశంసలు కురిపించారు. ఇదే విధంగా వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా ముందుకు వెళ్లాలంటూ కార్యకర్తలకు సూచించిన అనంతరం విలేఖరులతో మాట్లాడారు. ప్రజల కోసం చెప్పలేనన్ని సంక్షేమ పథకాలు చేశామన్నారు. రైతుబంధు, రైతుబీమా, షాదీ ముబారక్ కల్యాణలక్ష్మి, దళితబంధు, బీసీ బందు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో విధాలుగా అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ అధికార టీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టిన సీఎం కేసీఆర్ నిలుస్తారన్నారరు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు, నల్లమూతి వెంకట నారాయణ, సూర వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ లంకా విజయలక్ష్మి, రసూల్, సత్తి, నాగేశ్వరరావు, మారుతి సత్యనారాయణ, గాదె లింగయ్యలు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలి

**సుజాతనగర్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**
విద్యార్థులు చిన్ననాటి నుంచి ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని వాటి సాధన కోసం అహర్నిశలు కృషి చేయాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. మండలంలోని వేపలగడ్డలో అబునదల్‌కలాం ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నూతన విద్యార్థులకు ఓరియెంటేషన్ తరగతులను నిర్వహించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ, డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు, విద్యావేత్త డాక్టర్ రమేష్‌కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీచర్స్‌డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేశారు. విద్యార్థులు నేరాల ఒలికి పోకుండా చదువుపై ఏకాగ్రత పెట్టుకోవాలని అన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిగా వెంకటేశ్వరచారి

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**



జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎం.వెంకటేశ్వరచారీ నూతనంగా నియమి తులయ్యారు. ఇక్కడ డీఈవోగా పనిచేస్తున్న సోమశేఖరశర్మ ఖమ్మం డీఈవోగా పూర్తి అధనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. దీంతో ఆయన స్థానంలో విద్యాశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్న వెంకటేశ్వ్రారీని నియమిస్తూ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

## గోడె నరసింహారావు సేవలు అభినందనీయం

**కొత్తగూడెం, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**



గోడె నరసింహారావు సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఆగస్టు 31వ తేదీన పదవీ విరమణ చేసిన కలెక్టరేట్ కార్యాలయ సబార్డినేట్ నరసింహారావు పదవీ విరమణ అభినందన సభ మంగళవారం ఐడీవోసీలో నిర్వహించారు. ఆయనకు శాలువ కప్పి సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఏవో గన్యా, నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్షుడు అజ్మీరా రాంరవి, కన్యావతి, తాజుద్దీన్, మస్తాన్, వై.నరసింహారావు, గౌతమ్‌లు పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**



ఈవీఎం, వీవీప్యాట్ గోదాం వద్ద పటిష్ట పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. మంగళవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలోని వీవీ ప్యాట్, ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాం సీలు, సీసీ కెమేరాలను పరిశీలించి తనిఖీ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోదాం వద్ద చేపట్టిన రక్షణ ఏర్పాట్లను తనిఖీ చేసి నివేదికను పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో శిరీష, తహసీల్దార్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# మెడికల్ సీట్ల కేటాయింపుల్లో గందరగోళం

### కౌన్సిలింగ్ తేదీలలో అయోమయం
### విద్యార్థులకు సీట్లు కేటాయించాలి : రాయల సతీష్‌బాబు డిమాండ్



**ఖమ్మం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త ః**
2వ విడత మెడికల్ కౌన్సిలింగ్ షెడ్యూల్ తేదీ ఈ నెల 7తో ముగుస్తుండడంతో ఆ తేదీని 10వ తేదీ వరకు పొడిగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. అలాగే 3వ విడత ఆప్ గ్రేడేషన్ ఇవ్వాలని వరంగల్ కాళోజి నారాయణరావు యూనివర్శిటీ ముందు వైద్య విద్యార్థులు నిరసన తెలిపి అధికారులను కోరారు. షెడ్యూల్ తేదీని పొడిగించకపోతే విద్యార్థులు కాలేజీలో చేరే అవకాశాన్ని కోల్పోతారని ఖమ్మం డాక్టర్స్ మెడికల్ అకాడమీ డైరెక్టర్ సతీష్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో ఆశలతో కష్టపడి చదివిన విద్యార్థులకుసీట్లు దొరికే పరిస్థితి లేకుండా పోతుందని, ఆల్ ఇండియా క్యాటగిరి సీట్ల కేటాయింపు తేదీల్లోనూ , ఆంధ్ర, తెలంగాన వైద్య కళాశాలలో సీట్లు భర్తీ కేటాయింపు తేదీలలో 1,2రోజుల వ్యవధిలోనే ఉండటం వల్ల విద్యార్థులు వారికి నచ్చిన వైద్య కళాశాలలో సీట్లు పొందేందుకు అవకాశం లేకుండా పోతుందని వ్యక్తం చేశారు. రాఊష వైద్యాధిక శాఖ మంత్రి హరిష్‌రావు విజ్ఞప్తి చేసినా కూడా తెలంగాన విద్యార్థులకు అన్యాయం జరిగే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. స్వరాష్ట్రంలోనే ఉన్న విద్యార్థులకు సీట్లు దొరకని పరిస్థితి ఏర్పడిందని, ఉన్న సీట్లు అన్ని బ్లాక్ చేయటం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తెలంగాణ విద్యార్థులకు సీట్లు కేటాయంచేలా తీసుకోవాలని డిమాండ్ చేశారు.






## ప్రియదర్శినిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యావిబాగం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త ః**



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా స్దానిక ఖమ్మం రూరల్ మండలంలో గల ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్దినీలు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులే గురుతర బాధ్యత నిర్వర్తించారు. ఉపాధ్యాయులుగా మారి తోటి వారికి తమదైన శైలిలో పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. ఈ సందర్బంగా విద్యార్దినీలు రాసిన అచార్యన్ అభియాంతిష్ పుస్తకాన్ని కళాశాల చైర్మన్ డా॥ కాటేపల్లి నవీన్‌బాబు మంగళవారం ఆవిష్కరించారు. ఈ వేడుక కనుల పండువుగా జరిగింది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టరన అట్లూరి వెంకటరమణ, ప్రిన్సిపల్ డా॥ బి గోపాల్, ఉపాధ్యాయుల వివిధ విబాగాల అధిపతులు, అధ్యాపకులు, కల్చరల్ ఇన్‌చార్జ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్‌లో గురుపూజోత్సవం

**ఖమ్మం విద్యావిబాగం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త ః**



రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ప్రముఖ తత్వవేత్త, ద్వితీయ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీదర్‌రావు, డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానిఇకి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతీ విద్యార్ది తమ జీవితానికి మార్గదర్శకుడైన తమ గురువును మరువరాదని, గురువు పట్ల ఎంతో భక్తి శ్రద్దలతో మెలగాలని ఆయన ఈ సందర్బంగా చిన్నారులకు సూచించారు. అనంతరం గురువులను విద్యార్దినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపల్ ఎం ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రెజొనెన్స్ ఇన్పోలో టీచర్స్ డే వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త ః**




ప్రముఖ తత్వవేత్త, ద్వితీయ రాఊషపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్బంగా టీచర్స్ డే వేడుకలు వీడీవోస్ కాలనీలోని రెజోనెన్స్ ఇన్పో పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల డైరెక్టర్‌లు నీలిమ, ఆర్వీ నాగేంద్రకుమార్, శ్రీదర్‌రావులు డా॥సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోపాలక్రిష్ణ, ఉపాధ్యాయులు, ఉపాద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఆదర్శప్రాయుడు కామ్రేడ్ పివి శ్రీనివాస్

### -పోతినేని సుదర్శన్, మీడిఎం బాబురావు

**భద్రాచలం ప్రభాతవార్త:**
మూడు దశాబ్దాలు పాటు విప్లవ జీవితంలో కొనసాగి మార్క్సిజంను అవగాహన చేసుకుని క్రమశిక్షణ గల జీవితాన్ని గడిపిప కామ్రేడ్ పివి శ్రీనివాస్ ఆదర్శనీయుడని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావుల అన్నారు. పివి శ్రీనివాసరావు సంస్మరణ సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన బండారు చంద్రరావు భవన్‌లో జరిగింది. ఈ సభలో వారు మాట్లాడుతూ.. నేడున్న రాజకీయ పరిస్థితులలో పేద ప్రజలకు అండగా నిలిచిన కామ్రేడ్ పివి శ్రీనివాస్ మరణం పార్టీకి, కుటుంబానికి తీరని లోటని అన్నారు. విస్తృతంగా వర్గ పోరాటాలు నిర్వహించడమే కామ్రేడ్ పీవీకి మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, పీవీ శ్రీనివాస్ సతీమణి స్వర్ణ జ్యోతి, పాఊర్ట జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, ఏజే రమేష్, మాజీ డిసిబి చైర్మన్ ఎలమంచి రవికుమార్, భద్రాచలం నియోజకవర్గం కో కన్వీనర్ కారం పుల్లయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, ములుగు జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబశివరావు, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రేణుక, ఎస్.గంగ, బి.వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, పి.సంతోష్‌కుమార్, నాదెళ్ల లీలావతి పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

### నల్ల బ్యాడ్జిలతో విధులకు హాజరు

**ప్రభాతవార్త పినపాక సెప్టెంబర్ 01**
విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జెఏసి పిలుపు మేరకు సమగ్ర శిక్షా ప్రాజెక్టు జిల్లా కార్యాలయం మండల, పాఠశాల స్థాయిలో పని చేస్తున్న వివిధ రకాల కాంట్రాక్టు ఉద్యోగుల శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం పినపాక తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. సంఘం నాయకులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంప్లెక్స్ పాఠశాల కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్సు, కస్టర్ రిసోర్సు పర్సన్లు, ఐఈఆర్పీలు, మెసేంజర్లు, పార్టుటైం, ఇన్సట్రక్టర్లు, కెజీబివి, యుఆర్ఎస్ స్పెషల్ ఆఫీసర్లు, సిఆర్టీలు, పిఇడి, అకౌంటెంట్, కంప్యూటర్ టీచర్లు, ఒకేషనల్ ఇన్స్‌ట్రక్టర్స్, వంట మనుషులు, వాచ్‌మ్మెన్లు, అటెంటర్లు, అదేవిధంగా కెజీబీవి టైప్ 4 (మోడల్ స్కూల్, హాస్టల్‌లలో కేర్ టేకర్, ఎఎన్ఎం, వంట మనుషు, నైట్ వాచ్‌విమెన్‌లు పని చేస్తున్నారని వారిని గుర్తించి వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. డిపిఓ స్థాయిలో ఎపిఓ, సిస్టమ్ ఎనలిస్ట్, డిఎల్ఎంఎ, డేటా ఎంట్రీ ఆపరేటర్లు టెక్నికల్ పర్సన్, ఆఫీస్ సబార్డినేటర్స్‌గా వివిధ స్థాయిలో పని చేస్తున్నారని అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కనీస స్కేల్‌తో పాటు సమగ్ర శిక్షా కెజిబివి యుఆర్ఎస్‌ను విద్యాశాఖలో విలీనం చేసి కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని క్రమబద్ధీకరించాలన్నారు. సమగ్ర శిక్షలో పని చేస్తున్న మహిళలకు 180 రోజులు ప్రసూతి సెలవుల ఇవ్వాలన్నారు. గ్రూప్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కాంట్రాక్ట్ సిబ్బంది నల్లరిబ్బన్లు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు, ముకేష్, గిరిబాబు, పాపారావు, ఎంఐఎస్‌లు మాధురి, గురవయ్య, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాలకు రోడ్లు బిఆర్ఎస్‌తోనే సాధ్యం

### రోడ్డుకు శంకుస్థాపన చేసిన విప్ రేగా

**ప్రభాతవార్త పినపాక సెప్టెంబర్ 01**
నియోజకవర్గ వ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు సైతం రహదారులు ఏర్పాటు చేయడం బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని తెలంగాణ ప్రభుత్వ విప్ శాసన సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. మండలంలోని రేగా శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మండల పరిధిలోని జగ్గారం, పాండురంగాపురం, జానంపేట, చెగార్శల, టి.కొత్తగూడెం, దుగినేపల్లి, పినపాక పంచాయతీల పరిధిలోని ఎస్‌డిఎఫ్ నిధులతో 9కోట్ల 50 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం పలు గ్రామ పంచాయతీలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ వెంకటేశ్వరరావు, ఎంపిపి గుమ్మడి గాంధీ, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు సతీస్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మెన్ భద్రయ్య, సహకార సంఘం చైర్మన్ రవి శేఖర్ వర్మ, బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి భవాని శంకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, ఎంపిటీసీలు, సర్పంచులు, ప్రజప్రతినిధులు, పార్టీ నాయకులు తదిరులు పాల్గొన్నారు.




# పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి గొప్పవరం

అశ్వాపురం,సెప్టెంబర్05,(ప్రభాతవార్త). రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపడుచులకు గొప్పవరమని ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు.మంగళవారం ఆయన మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 20మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటివరకు రాష్ట్రవ్యాప్తంగా 13లక్షల మంది పేదింటి ఆడపడుచులు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా లబ్దిపొందారన్నారు.మహిళలకు కళ్యాణలక్ష్మి ద్వారా లక్ష రూపాయలు, గర్భందాల్చితే అంగన్‌వాడీ ద్వారా పోషకాహారం,ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన ఉచిత కాన్పు,కాన్పులలో కేసీఆర్ కిట్టు,ఆడబిడ్డ పుడితే 13వేలు,మగబిడ్డ పుడితే 12వేల రూపాయలు,పిల్లలు పుట్టినప్పటి నుండి ఉన్నత విద్యనభ్యసించి ఉద్యోగాలలో స్థిరపడేవరకు ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ,వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,సర్పంచులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,తహశీల్దార్ ఎం రమాదేవి లబ్దిదారులు పాల్గొన్నారు.



## సమాజాన్ని తీర్చిదిద్దేది గురువులే

మణుగూరు,సెప్టెంబర్05,(ప్రభాతవార్త).



సమాజాన్ని ప్రపంచాన్ని నడిపించే గొప్పగొప్ప వ్యక్తులను తీర్చిదిద్దేది గురువులేనని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ భూక్యా శ్రీనివాస్ పేర్కొన్నారు.మంగళవారం మణుగూరులోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో,కళాశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవవేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో ప్రధానాచార్యులు మాట్లాడుతూ దేశంలో ఎంతోమంది మహోన్నత వ్యక్తులు అనేక రంగాలలో ప్రావీణ్యులుగా వున్నారంటే దానికి కారణం గురువులేనని,బెత్తంతో బెదిరించాలన్నా,ప్రేమతో పలకరించాలన్నా అది గురువులకే సాధ్యమని,ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో పాటు గురువులను గౌరవించాలని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం ప్రధానాచార్యుడిని ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామతిరుపతి, రమేష్‌బాబు, సాంబమూర్తి, అనిల్, కరీం, భాస్కరరావు,శిరీష,ప్రవంతి విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను గద్దె దించుతాం

మణుగూరు,సెప్టెంబర్05,(ప్రభాతవార్త).



రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలందరి మద్దతుతో కేసీఆర్‌ను గద్దె దించుతామని పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన మణుగూరులోని సుందరయ్యనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌ను ప్రజలకు వివరించారు.నియోజకవర్గంలో భారాస పార్టీ చేసింది శూన్యమని, అబద్ధపు మాటలతో,అమలుకు నోచుకోని హామీలతో యువతను, మేధావులను,మహిళలను,ప్రజలను తీవ్రస్థాయిలో మోసం చేస్తున్న ఏకైక ప్రభుత్వం భారాస అన్నారు.వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని,ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. నాయకులు పుచ్చకాయల శంకర్,కేవీ రావు,తరుణ్,అబ్దుల్లా,మానస తదితరులు పాల్గొన్నారు.

## పోరాటయోధుడు కొమరయ్య చిరస్మరణీయుడు

మణుగూరు,సెప్టెంబర్05,(ప్రభాతవార్త).

సింగరేణి కార్మికులకు అనేక హక్కులను సాధించిన పోరాటయోధుడు యూనియన్ నాయకుడు కొమరయ్య అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొల్లోజు అయోధ్య అన్నారు.మంగళవారం మణుగూరులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కొమరయ్య 27వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ నాయకత్వంలో సింగరేణి కార్మికుల సంక్షేమంకోసం పోరాడిన పేదప్రజల ఆశాజ్యోతిగా కొనియాడారు. కార్మికులు తమ గుండెల్లో కొమరయ్యను ప్రత్యేకంగా ఆరాధిస్తారన్నారు. నాయకులు లక్ష్మీనారాయణ, మోహన్‌రావు, రాంగోపాల్, సుధాకర్, రాజబాబు,వీరయ్య,రాజు,సర్వర్,కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించకపోతే ఉద్యమిస్తాం

మణుగూరు,సెప్టెంబర్05,(ప్రభాతవార్త).



సింగరేణి కార్మికులకు వేజ్ బోర్డు బకాయిలను ఏకకాలంలో చెల్లించని పక్షంలో ఉద్యమిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు.మంగళవారం మణుగూరులోని సీపీఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం రెండు విడుతలలో బకాయిలు చెల్లిస్తామని గుర్తింపుసంఘం ద్వారా నామమాత్రపు ప్రకటనలు చేస్తూ కార్మికులను మోసం చేయడం సరైంది కాదన్నారు.ఒకేసారి చెల్లించడానికి సింగరేణి సంస్థ వద్ద డబ్బులు లేవని,విద్యుత్ సంస్థలనుండి బకాయిలు వస్తే చెల్లించడానికి అవకాశం వుందన్నారు.ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయాలని కోల్ ఇండియా చైర్మన్ చెప్పినవిధంగా ఏకకాలంలో బకాయిలు చెల్లించాలన్నారు.ఈ సమావేశంలో జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్,బ్రాంచ్ కార్యదర్శి రాంగోపాల్ నాయకులు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మల్లెలమడుగులో పోషకాహార వారోత్సవాలు

అశ్వాపురం,సెప్టెంబర్05,(ప్రభాతవార్త).




పోషకాహార వారోత్సవాలను మంగళవారం మల్లెలమడుగు అంగన్‌వాడీ కేంద్రం-1 టీచర్ రెడ్డి అరుణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణీలకు,బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పాఠశాల టీచర్ పద్మ బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న రమాదేవి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 5 - (ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా కొత్తగూడెం మున్సిపాలిటీ కూలీలైన్ హెచ్‌ఎం గుంటి రమాదేవి అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన ఉపాధ్యాయుల దినోత్సవంలో ఆమె ఈ అవార్డును అందుకున్నారు. 22 ఏళ్లగా ఉపాధ్యాయ వృత్తిలో రమాదేవి కొనసాగుతున్నారు. ఎక్కడ పనిచేసినా తనదైన ముద్ర వేసుకొని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నారు. రమాదేవికి అవార్డు రావడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

అశ్వాపురం,సెప్టెంబర్05,(ప్రభాతవార్త).



మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పేద కుటుంబంలో పుట్టి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకొని అంచెలంచెలుగా ఎదుగుతూ దేశ రాష్ట్రపతిగా పదవీబాధ్యతలు చేపట్టిన సర్వేపల్లి ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు.సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు.విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

**రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో** :మండలకేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో ఉపాధ్యాయదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడెపూడి వెంకటేశ్వరరావు,ఉపాధ్యాయినిలు విజయ,అరుణ,విజయకుమారి విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 5 - (ప్రభాతవార్త):

లక్ష్మీదేవిపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులను ఈ నెల 9వ తేదీన కొత్తగూడెం కోర్టులో జరిగే లోక్ అదాలత్‌లో రాజీపడే కేసులు, యాక్సిడెంట్ కేసులు, వివాహ సంబంధించిన కేసులు చీటింగ్ కేసులు, రాజీ చేసుకోవచ్చని, అదే విధంగా ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు అతి తక్కువ ఫైన్ వేయడం జరుగుతుందని ఎస్సై సంతోష్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో రూ.500 నుంచి రూ.వెయ్యి వరకు ఉంటుందని, ఎవరైతే కేసుల్లో ఉన్నారో వారు కోర్టుకు వచ్చి ఫైన్ కట్టుకొని క్లోజ్ చేసుకోవచ్చని తెలిపారు.

## ఆర్‌ఏఈపీ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు

ఇల్లెందు రూరల్, ఆగస్టు 5 - (ప్రభాతవార్త):

ఇల్లెందు మండలంలో మిట్టపల్లి గ్రామంలో ఆదివాసీ గిరిజన నాయకులు శిక్షణ తరగతులకు పిలుపును ఇవ్వడం జరిగింది. సెప్టెంబర్ ఆరో తేదీన ఐతా కాంప్లెక్స్‌లో నిర్వహించే శిక్షణా తరగతులు ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు ఆహ్వానించారు. రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ... గిరిజనులకు ఏజెన్సీనసలో జరుగుతున్నటువంటి నష్టాల గురించి కూలంకశంగా వివరిస్తామని శిక్షణా తరగతులు నిర్వహించబోతున్నామని అనానసరరు. కేంద్ర ఎస్టీ ఐక్యవేదిక సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రతి ఆదివాసీ గ్రామాలకు గూడాలకు, తండాలకు కరపత్రాలను పంచడం జరిగింది. అధిక సంఖ్యలో ఆదివాసీ గిరిజన నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సింగరేణి కార్మికుల వేతన బకాయిలు ఒకే దఫాలో చెల్లించాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

సింగరేణి కార్మికుల పదకొండవ వేతన బకాయిలు ఒకే దఫాలో చెల్లించాలని ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరిస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటి ప్రధాన కార్యద్శి కె. సారయ్య, బ్రాచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్‌లు అన్నారు. మంగళవారం కోయగూడెం ఓసిలో మొదటి ఫిష్ట్‌లో యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సింగరేణి కార్మికుల పదకొండవ వేతనం ఎన్నో నిర్భంధాల మధ్య కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి మెరుగైన ఒప్పందం సాధించామని, అట్టి వేతనాలు గత మూడు నెలలుగా కార్మికులు పొందుతున్నారని కానీ నూతన వేతనాలకు సంబంధించి 23 నెలల బకాయిలు కార్మికులకు రావాల్సి ఉంది దానిపై కోలిండియాతో జరిపిన చర్చల ఫలితంగా ఆగస్టు నెల 2న కోలిండియా సెప్టెంబర్ నెల వేతనాలతో బకాయిలు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దాని ఫలితంగా కోలిండియా కార్మికులు ఒకే దఫా సెప్టెంబర్ నెల వేతనాలతో తీసుకున్నారని వారు అన్నారు. కోలిండియా కంటే ముందుగా సింగరేణి కార్మికుల వేతన బకాయిలు తీసుకునే సంప్రదాయం ఉండే మొదటి బోర్డు వేజ్ నుండి పదోవ వేజ్ బోర్డు వరకు కోలిండియ కార్మికుల కంటే సింగరేణి కార్మికులు తీసుకునే వారు కానీ సింగరేణిలో భిన్నంగా ఉందని పైసలు లేవని గుడ్డి సాకులు చెబుతు దాటేస్తుందన్నారు. సింగరేణి లాభాల పరంపవ కొనసాగుతున్న కంపెనీ వద్ద డబ్బులు లేవని అనడం సిగునగ చేటని దుయ్యపట్టారు. ఇంత రాద్ధాంతం జరుగుతున్న గుర్తింపు సంఘం టిబిజికేఎస్ నోరు మెదపకపోవడం ఎమిటని ప్రశ్నించారు. కేవలం రానున్న జనరల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆనాడు కార్మికుల ఖాతాలో వేసి మేమె ఇచ్చాం అన సంకలు కొట్టుకొని ఎన్నికల్లో లబ్ధి పోందాలని చూస్తున్నారని అన్నారు. వారి నిర్లక్ష్యం మూలాన నేడు కార్మికులకు రావాల్సిన బకాయిలు కంపెని లాబాళపై వాట ఆలస్యం కావడానికి వారి మౌనమే కారణం అని అన్నారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహించి వినతిపత్రాలు ఇవ్వాలని నేడు ఇల్లందు జీఎం కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టినున్నట్లు తెలిపారు. సింగరేణి కార్మికుల పదకోండవ వేతన 23 నెలల బకాయిలను ఒకే దఫాలో చెల్లించాలని, సింగరేణికి 2022,23 ఆర్ధిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో 35శాతం వాటాను వెంటనే చెల్లించాలని, అలవెన్సులపై ఆదాయపు పన్ను కోలిండియా మాదిరిగా యాజమాన్యం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బ్రాంచి సహాయ కార్యదర్శులు కొంగర వెంకటేశ్వర్లు, గడదాసు నాగేశ్వరావు, టిజెఎస్ జిల్లా ఉపాధ్యాక్షులు గుగులోత్ కృష్ణ, సీపీఐ టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోత్ రాంచందర్‌నాయక్, ఫీట్ సహాయ కార్యదర్శి షేక్ సర్వర్, క్లర్క్ స్టాఫ్ నాయకులు రంజీత్, శ్రీనివాస్, రాందాస్, రామకృష్ణచారి, ఇబ్రహిం, షబ్బీర్, వెంకటనర్సయ్య, ఐలయ్య, మైఖేల్, ఇస్మాయిల్, కనకరాజు, ప్రభుదాస్, ఖాదర్, ఐతా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాన్ని లెక్కచేయకుండా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ విస్తృతంగా పర్యటన



**కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మంగళవారం విస్తృతంగా పర్యటించారు. కొత్తలింగాల, రాయిగూడెం, పాతలింగాల, పండితాపురం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని మండలాలలతో పోల్చుకుంటే కామేపల్లి మండలంలో ముందర అభివృద్ధి పనులు జరిగాయన్నారు. నియోజకవర్గంలో దాదాపుగా అన్ని గ్రామపంచాయితీలో 90శాతం సీసీ రోడ్లు పూర్తి అయ్యాయాని అన్నారు. మొన్నటికి మొన్న అందరి చిరకాల వాంఛ అయినటువంటి బస్ డిపో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా బ్రహ్మాండంగా ప్రారంభోత్సవం చేసుకున్నాము అన్నారు. ఆనాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నప్పుడు మన అందరి నినాదం ఒకటే ఇల్లెందు నియోజకవర్గానికి బస్ డిపో కావాలని, ఎందుకంటే 60సంవత్సరాల బట్టి మనం ఎదురుచూపులు అని ఇప్పుడు ఇల్లందు పేరుతోటి ముందు వెనుక ఇల్లందు పేర్లతోటి 25బస్సులు మన బస్ డిపోకు ఉన్నాయంటే నిజంగా చాలా సంతోషంగా ఉందన్నారు. వేరే వాల్లు కూడా మనని విమర్శించకుండా మనం సంక్షేమ పథకాల్లోనూ మన ముఖ్యమంత్రి ఇస్తున్నటువంటి ప్రతి పథకం ఎవ్వరు వేలెత్తి చూపడానికి మాట్లాడానికి అవకాశం ఇవ్వకుండా అభివృద్ధిలో ముందున్నమన్నారు. అభివృద్ధి పనుల విషయంలో కామేపల్లిలో ఇంకా ముందుంచే విధంగా బాధ్యత నేను తీసుకుంటున్నాను. అనేసి మనస్పూర్తిగా కోరుకుంటూ నాలుగున్నర సంవత్సరాలు మీ అందరి భుజాన వేసుకొని ఎప్పటికప్పుడు ఏ అర్ధరాత్రి అయిన నన్ను ముందకు నడిపించినందుకు మీ అందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మీ అందరి చల్లని దీవెనలు ఆశీర్వాదాలు నాపై ఉండాలని మరస్పూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, ఎంపీపీ బానోత్ సునీత, కొత్త లింగాల కోట మైసమ్మఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, సర్పంచ్ బొడ్డు కాంతమ్మ, రాయల వెంకటేశ్వర్లు, కొమ్మినేని శ్రీనివాసరావు, ఎలమద్ది అప్పారావు, సునీత, లకావత్ సునీత, ఆదూరి ప్రసాద్ లకావత్ భీమా, మూడు శ్రీను, రాధ, బోడ రాంజీ, వడియాల కృష్ణారెడ్డి, లక్ష్మణ చౌదరి, బానోత్ రవి, ఆడెపు బిక్షపతి, కృష్ణారావు, గోపి, సత్యనారాయణ, కేలోత్ భాస్కర్ నాయక్, పుచ్చకాయల కోటయ్య , జరుపుల భగవాన్ తదిరులు పాల్గొన్నారు.

# పార్టీ ద్రోహులపై త్వరలో చర్యలు తీసుకుంటాం : దిండిగాల



**ఇల్లందు,అర్బన్,పెప్టెంబర్ ప్రబాతవార్త4:**

పార్టీలో ఉంటు పార్టీకి ద్రోహం చేసే వారిపై త్వరలో చర్యలు తీసుకుంటామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్ అన్నారు. ఎన్నో త్యాగాలు, పోరాటాల మూలన సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ చూసి ఓర్వలేకకొందరు ద్రోహులు పార్టీని విమర్శించటమే పనిగా పెట్టుకున్నరన్నారు. ఇదిఇలా ఉండగ ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జీగా నియమకమైనరాజ్యసభ సభ్యుడు మద్దిరాజ రవిచంద్ర ఈ నెల 10న ఇల్లందుకు వస్తున్న సందర్భంగ అయనకు ఘన స్వాగతం పలకాలన్నారు. భారీ సంఖ్యలో కార్యకర్తలు కదలిరావాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మర్ జానీ, మనోహర్ తివారీ, సుదదీర్ తోల్లా, రంగనాథ కౌన్సిలర్ జేకే శ్రీను, మేకల శ్యామ్, పరుచూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం...



**ఇల్లందు,అర్బన్,పెప్టెంబర్, ప్రబాతవార్త5:**

డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ జయంతిని సింగరేణి జేకే హైస్కుల్ నందు డీవైపీఎం మెహన్‌రావు అధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాద్యులు వెంకటేశ్వరరావు నేతృత్వంలో అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ, రాథకృష్ణ జయంతినిఉపాధ్యాయ దినోత్సవంగ జరుపుకోవటం అనవాయితా వస్తుందన్నారు. ఉపాధ్యాయులు భావితరాలకు మార్గదర్శకులుగా ఉంటారన్నారు. విద్యార్ధులు ఉపాద్యాయులను ఆదర్శంగా తీసుకోలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసు, సుధాకర్, మేరి తదితరులు పాల్గొన్నారు. ఇదిఇలా ఉండగ పట్టణంలోని సాహితి డిగ్రి కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటీ వెంకటేశ్వరరావుపాల్గొని పలువురు అధ్యాపకులను సన్మానించారు.




# ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన హరిప్రియ ఫౌండేషన్ హస్పిటల్ ఉచిత వైద్య సేవలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హరిప్రియ ఫౌండేషన్ హస్పిటల్ డైరెక్టర్ బానోత్ పూల్‌సింగ్ నాయక్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హస్పిటల్‌లో డాక్టర్ బి.హరికృష్ణ ఎండీ ఫిజీషిన్, డాక్టర్ కె. విజయ్ ఫిజిషియన్, డాక్టర్ కె. అజయ్‌మోహర్ ఎంబిబిఎస్ వైద్యులు అందుబాటులో ఉంటారని, త్వరలోనే మరిన్ని సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అద్యక్ష, కార్యదర్శులు ప్రసాద్, బోడ బాలునాయక్, జిల్లా నాయకులు బానోత్ రామనాయక్, కిషన్‌నాయక్, హస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మలేరియా మందు పిచికారి



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

మండలంలోని మలేరియా ప్రభావిత గ్రామాలలో ముందస్తు నివారణ చర్యలో భాగంగా గృహముల లోపల పిచికారి చేసే ఆల్ఫాసైపిర్ మిత్రిన్ అనే మందు పిచికారి చేసినట్లు సులానగ్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ మంగళవారం తెలిపారు. దోమల నివారణలో ఎంతో ప్రభావితంగా పనిచేసే ఈ మందుని ప్రతి ఒక్కరూ గృహములోపల పిచికారి చేయించుకోవడం వల్ల పెద్ద దోమలు చనిపోయి దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులైన మలేరియా డెంగ్యూ , చికెన్ గున్యా, మెదడువాపు , బోదకాలు తదితర వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని నిటి నిల్వలు లేకుండా చుసుకోవాలని ప్రతి మంగళవారం శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యురాలు శైలజ, సూపర్‌వైజర్ పోరండ్ల శ్రీనివాస్, మానస , ధనసరి రాంబాబు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**టేకులపల్లి,ప్రభాతవార్త:**



మండలంలోని ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాల, కళాశాలల ఆధర్యంలో సర్వేపల్లి రాధకృష్ణన్ జన్మ దినాన్ని పురస్కరించుకోని ఉపాద్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. విద్యార్ధులచే పాఠాలు బోధించే కార్యక్రమం, విద్యార్ధులు అధ్యాపకుల స్థానంలో పాఠాలు బోధించారు. విద్యార్దులు ఉపాద్యాయులకు, అధ్యాపకులకు సన్మానించారు. విద్యార్ధులను ఉద్దేశించి అధ్యాపకులు, ఉపాద్యాయులు మాట్లాడారు. అజ్ఞానం అనే కారాన్ని తోలగించి విజ్ఞానం ఇచ్చే వ్యక్తి గురువు అని, అందరు చదవాలి అందరూ ఎదగాలి అనేది గురువు లక్ష్యం అని వారు అన్నారు. విద్యార్ధులు గురువు స్థానం పోందినప్పుడు అధ్యాపకుల సాదకబాదలు అర్ధమయ్యాయని విద్యార్ధులు కృషితో కష్టపడి చదివి ఉన్నతస్థాన్నాని పోందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పాఠశాల హెచ్‌యంలు ఉపాద్యాయులు ఎస్‌యంసి చైర్మన్‌లు పాల్గొన్నారు.

# గీతాంజలి స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

దమ్మపేట, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త): మండల కేంద్రం దమ్మపేటలో గల గీతాంజలి స్కూల్‌లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరత్నం తన చిన్ననాటి తెలుగు మాష్టారు శ్రీ ప్రతివాత భయంకర శంకర రామానుజం, వారి అన్నగారైన గౌరయ్యలను ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ



దినోత్సవం రోజు వీరిని సత్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. కాగా హాజరైన వక్తలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రముఖమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, లయన్స్‌క్లబ్ సభ్యులు అత్యం వెంకటేశ్వరరావు, సికె నాగార్జున, చామర్తి గోపిశాస్త్రీ, గట్ల శ్రీనివాసరావు, పానుగంటి లక్ష్మణ్, సర్వయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్‌డే వేడుకలు



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త): అశ్వారావుపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం టీచర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహారావు, వెంకటయ్య, సంగీతలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దూబగుంట్ల దుర్గారావు, యుఎస్ ప్రకాషరావు, కొఠారు చలపతిరావు, శీమకుర్తి వెంకటేశ్వరావు, సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సత్కరించిన ఎంపిపి



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త): ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలంలోని 40 మంది ఉపాధ్యాయులను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరువాత మనకు గురువే అని అన్నారు. ఒక వ్యక్తికి మంచి చెడులు, బుద్ధి, బ్రతకడానికి మార్గం గురువుల ద్వారానే సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ఈ రోజు ఇంతమంది ఉపాధ్యాయులను సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంఇఓ పి కృష్ణయ్య, ఎంపిఓ సీతారామరాజు, బిఆర్‌ఎస్ నాయకులు బండి పుల్లారావు, చిట్లూరి ఫణీంద్ర, యుఎస్ ప్రకాషరావు, సత్యవరపు సంపూర్ణ, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ ఫౌండర్ పుట్టిన రోజు వేడుక

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):



వాసవిక్లబ్ ఫౌండర్ కల్వకుంట్ల చంద్ర సేన గుప్త పుట్టిన రోజు సందర్భంగా స్థానిక శ్రీ వాసవి కోటి శివ లింగాల కార్యక్రమం వద్ద ఉపాధ్యాయ దినోత్సవ వేడుకను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పేటలో గత 38 సంవత్సరాలుగా జవహర్ కాన్వెంట్ కొనసాగిస్తూ ఇటీవల పది ఫలితాల్లో 10/10 సాధించిన సందర్భంగా పాఠశాల టీచర్ ఇనుగంటి ప్రవీణ్‌ను, జెడ్పీఎస్‌ఎస్‌లో ప్రధానోపాధ్యాయులుగా సేవలందించిన జెడ్‌సి అత్తులూరి పురుషోత్తంను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భోగవల్లి రాంబాబు, ముత్త సుమాకర్, కలకోటి సత్యనారాయణ, వాసవి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లుకు ఉత్తమ హెచ్ఎం పురస్కారం



దమ్మపేట, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త): మండల పరిధిలోని అంకంపాలెం గిరిజన గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోలెం వెంకటేశ్వర్లుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కింది. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో గిరిజన విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నందుకు గాను ఆయనకు అవార్డు దక్కింది. ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, డిడి మనెమ్మలు ఆయన ఉత్తమ పురస్కార ప్రశంశా పత్రం అందజేసి సత్కరించారు.

## ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌కు సత్కారం



అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 05 (ప్రభాతవార్త): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా పురస్కారం అందుకున్న రామన్నగూడెం టీచర్ కె సుజాతను స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, ఎంపిడిఓ శ్రీనివాస్‌లు శాలువాలతో సత్కరించి అభినందించారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): మనకు అందుబాటులో ఉండే పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా ఉండవచ్చునని సిడిపిఓ రోజారాణి పేర్కొన్నారు. పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా మండలంలో ఆసుపాక, కేశప్పగూడెం తదితర అంగన్‌వాడీ కేంద్రాలలో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ మన ఇంటి పెరటి తోటలోనే తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఇచ్చే ఆకుకూరలు, కూరగాయలు వేసుకోవచ్చునని వాటి ద్వారా మనం మనకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు స్వరాజ్యం, వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్‌లు ఆర్‌కెఎం లక్ష్మి, సావిత్రి, సునీత, లక్ష్మికుమారి తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలకు మద్దతు తెలిపిన దమ్మపేట మండల చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్



దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 05, (ప్రభాతవార్త): మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ముఖ్యమంత్రి కేసీఆర్ పాలేరు టికెట్టు కేటాయించకపోవడంతో బీఆర్ఎస్ పై అసహనంతో తుమ్మల ఉన్నారు. తుమ్మల అభిమానులు బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఆయన అనుచరులు, అభిమానులు, తుమ్మలకు మద్దతు తెలుపుతున్నారు. మంగళవారం చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ సభ్యులు గండుగలపల్లిలో ఉన్న తుమ్మల నివాసానికి వెళ్లి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీయపరంగా ఏ పార్టీలో కొనసాగినా వారి వెంట నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోతినేని వెంకట్రావు, ఆళపాటి రామచంద్రప్రసాద్, కృష్ణయ్య, మన్యం అప్పారావు, కొక్కిరాల శ్రీనివాసరావు, గడ్డిపాటి సత్యం, శరమళ్ల శ్రీను, గడ్డిపాటి బాబు, అడపా రాంబాబు, నల్లగుళ్ల సత్యనారాయణ, మోహన్, జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరావు, చిన్ని వీరితో పాటు కొయ్యల అచ్యుతరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, ఆళ్ల జంగం తదితరులు పాల్గొన్నారు.

## గురువు దైవంతో సమానం



దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 05, (ప్రభాతవార్త): గురువు దైవంతో సమానమని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ మేడిద వెంకట రత్నం అన్నారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ వెంకట రత్నం మాట్లాడుతూ తనకు పాఠాలు చెప్పిన గురువును, అలాగే తన ఉన్నతికి, తన కుటుంబాన్ని ఉన్నత స్థితిలో నిలబెట్టిన అన్నయ్యను గురువుగా భావించి వారి ఇరువురిని సన్మానించారు. వైఎస్ ఎంపిపి ధార మల్లిఖార్జునరావు మాట్లాడుతూ గురువులను గౌరవించుకోవడం పూర్వజన్మ సుకృతమని, గురువు వద్ద నేర్చుకున్న జ్ఞానం పిల్లలకు మంచి భవిష్యత్‌ను ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అత్యం వెంకటేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు సికె. నాగార్జున, చామర్తి గోపి శాస్త్రి, మేర సంఘం అధ్యక్షులు గట్ల సర్వేశ్వరరావు, పానుగంటి లక్ష్మణ్, నాయుడు బాబురావు, మేడిద రామకృష్ణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సీటు వచ్చినా రాకపోయినా ప్రజల మధ్యే ఉంటా

దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 05, (ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు సీటు వచ్చినా రాకున్నా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని ప్రజల మధ్యే ఉంటానని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జారె ఆదినారాయణ అన్నారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడిగా ఆయనతో పాటే కాంగ్రెస్ పార్టీలో చేరానని, అ శ్వారావుపేట నియోజకవర్గ అభ్యర్థిగా అప్లికేషన్ వేశానని, నాకు సీటు వచ్చినా రాకపోయినా వేరే ఎ వరికి ఇచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తూ నిత్యం ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధిష్ఠానం దృష్టికి తీసుకెళుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రాజకీయాల్లోనే ఉంటానని, ప్రజలకు సేవలు చేస్తానని తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ హరితహారం లక్ష్యం

**కారేపల్లి, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా హరితహారం కార్యక్రమం నిర్విరామంగా కొనసాగిస్తుందని వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి మండల పరిధిలోని వదిలే పాత కమలాపురం, కొత్త కమలాపురం గ్రామాల్లో రూ. 20లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లను వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వర్షంలోనే ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామంలో ఆడపడుచులు ఘనంగా పూలతో హారతులు పట్టి, బ్యాండ్ మేళాలతో ఘనంగా స్వాగతం పలికారు. సీసీ రోడ్లు ప్రారంభించిన అనంతరం మొక్కను నాటారు. ఆంజనేయస్వామి ఆలయంలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త కమలాపురం గ్రామంలో డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గ్రామ పంచాయితీల అభివృద్ధికి ప్రభుత్వం రూ. కోట్లు వ్యయం చేసి మౌళిక



వసతులు కల్పించిందన్నారు. వాతావరణ కాలుష్య నివారణకు మొక్కల నాటటమే పరిష్కారమార్గమన్నారు. ప్రతి పంచాయితీలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత గ్రామ పంచాయితీ లపై ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో 3వసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికరం చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగిలాల్, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాస్, చాగంటి కోటయ్య, మండేపూడి కోటి,



హోటల్ శ్రీను, వడ్డే శ్రీనివాసరావు, వల్లల శ్రీనివాసరావు, ముప్పారావు, వెంకయ్య, చాగంటి హన్మంతరావు, దుదిపాల భాస్కర్, ఎంపీటీసీ పాండ్యనాయక్, సర్పంచ్‌లు గుగులోత్ పద్మ, మంగ్యనాయక్, వట్టం ఉమారాణి, బానోత్ కుమార్, మాలోత్ కిషోర్, కో ఆప్షన్ ఎండి హనాఫ్, సొసైటీ డైరెక్టర్ లు మర్ప కట్ల రోశయ్య, దేగల ఉపేందర్, కో ఆప్షన్ ఎండి హనీఫన, మైనార్టీ అధ్యక్షుడు షేక్ గౌస్‌పాషా, యువజన నాయకులు భూక్యా రాంకిషోర్, ఎర్రబెల్లి రఘు, బానోత్ కోటి, గుగులోత్ హరు, బానోత్ వీరన్న, చక్రం, షాదీఖాన చైర్మన్ షేక్ షఫీ, తిప్పారపు నాగేంద్రబాబు, తొగరు శ్రీను, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఐటీఐ విద్యార్థికి ఆర్థిక సహాయం



**కారేపల్లి, సెప్టెంబర్ 5, (ప్రభాతవార్త) :** గుజరాత్‌లోని గాంధీనగర్ ఐటీలో చదువుతున్న సిద్ధి వినాయకకు ఎన్ఆర్ఐ ఆర్థిక సహాయం అందజేయగా కారేపల్లి ఎస్సై పి రామారావు మంగళవారం అందజేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... మండలంలోని ఉసిరికాయలపల్లికి చెందిన ఆటోడ్రైవర్ మాలోత్ కరణ్‌సింగ్ కుమారుడు మారుతీ సిద్ధి వినాయక గుజరాత్‌లోని గాంధినగర్ ఐటీ నందు మెకానికల్ విభాగంలో అడ్మిషన్ పొందాడు. తండ్రి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తుండటంతో ఆర్థిక పరిస్థితి బాగులేక హాస్టల్ ఖర్చులకు సైతం ఇబ్బంది పడుతుండటంతో కారేపల్లి పోలీసుల దృష్టికి కరణ్‌సింగ్ తీసుకురావడంతో కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు స్పందించి తన మిత్రుడు ఐన రాజు (యుఎస్ఎ) సహకారంతో వారి కుటుంబ సభ్యులకు సిద్ధి వినాయక ఖర్చుల నిమిత్తం రూ. 10వేలు ఆర్థిక సహాయం ఇవ్వగా పోలీస్ స్టేషనులో కుటుంభ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ నాగరాజకుమారి, సిబ్బంది వెంకన్న, సీతారాములు, కౌరమ్మ, హోమ్‌గార్డు శంకర్ పాల్గొన్నారు.

# పాఠశాలలో గురుపూజోత్సవం

**కారేపల్లి, సెప్టెంబర్ 5, (ప్రభాతవార్త) :** కారేపల్లి సింగరేణి మండలంలోని విద్యా సంస్థల్లో మంగళవారం గురుపూజోత్స వ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల పోలంపల్లిలో గురు పూజోత్స వం జరుపుకొన్నారు. విద్యార్థులచే స్వయం పాలన దినోత్స వం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్, విద్యార్థులు, ప్రధానోపాద్యాయుడు అజ్మీర వీరు నాయక్ సహ టీచర్ కె సుందర్‌లు గురుపూజోత్స వం సందర్భంగా శాలువా కప్పి



ఘనంగా సన్మానించారు. అనంతరం అందరికి మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకున్నారు.



ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మీ, ఆయా శ్రీలతలు హాజరైనారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గల కేజీబీవీ విద్యాలయంలో స్పెషల్ అధికారి ఝాన్సీ, సౌజన్య ఆధ్వర్యంలో గ్రూపు దినోత్స వం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, స్వాతి, విజయలక్ష్మీ, కవిత, సంధ్యారాణి, కృష్ణవేణి, వసంతా, కె సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల డిమాండ్లను పరిష్కరించాలి

**కారేపల్లి, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త) :**



ఆశా కార్యకర్తలకు రూ. 18వేలు అందజేయడంతో పాటు సమస్యలు పరిష్కరిం చాలని మంగళవారం మండల వైద్యాధికారికి ఆశా కార్యకర్తల సంఘం పలు డిమాండ్లతో వినతిపత్రాన్ని అందజేశారు. పారితోషికం లేని ఇతర పనులు ఆశా కార్యకర్తలతో చేయించవద్దని పారితోషికం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని ఆశాలు డిమాండ్ చేశారు. టీబీ స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించే పనని రద్దు చేయడంతో పాటు బీటీ, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతున్నారు. లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించడంతో పాటు వాలంటీర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆశాలకు పనిభారం తగ్గించాలి. జాబ్ దార్లను విడుదల చేయాలని, 2021జూలై నుండి డిసెంబర్ వరకు 6నెలల పీఆర్సీ ఎరియర్స్ వెంటనే చెల్లించాలని, పారితోషికం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని మండల కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో కళ్యాణి అచ్చమ్మ, దేవీ నర్స మ్మ, రాజేశ్వరి, కమల, హైమవతి తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రి చేయడమే మనందరి ధ్యేయం: మదన్‌లాల్

**వైరా, సెప్టెంబర్05, (ప్రభాతవార్త):** త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను అత్యధికంగా గెలిపించుకోవాలని, రాష్ట్రంలోని ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడమే మనందరి ధ్యేయమని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. మంగళవారం రాత్రి కొణిజర్లలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చిరంజీవి అధ్యక్షతన జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మండల పరిధిలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి కెసిఆర్ వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్‌ను ప్రకటించడం పట్ల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు అందరూ మదన్‌లాల్‌కు అభినందనలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నియోజకవర్గ అభ్యర్థిగా



మదన్‌లాల్‌ని ప్రకటించడం జరిగిందని, అందరం ఒకే తాటిపై ఉండి కొణిజర్ల మండలంలో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో తీసుకుపో వడమే ప్రతిఒక్కరి ధ్యేయం అని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో బానోతు మదన్‌లాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అబ్యర్థి బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు అందరూ బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి ముచ్చటగా మూడోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మూడోసారి కూడా ముఖ్యమంత్రి చేయాలని ఆయన అన్నారు. ఎవరికి ఎలాంటి తారతమ్యాలు లేవని మనందరం బిఆర్ఎస్



కుటుంబాన్ని అంతా కలిసికట్టుగా ఉండి మీ అందరిలో ఒకడిగా ఉంటూ మీకు అండగా ఉంటానని మదన్‌లాల్ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరం గడపగడపకు వివరిసూనత కెసిఆర్ సంక్షేమాన్ని తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ గెలుపు ధ్యేయంగా ముందుకు పోదామని, మీ అందరి సహకారం మీ అందరి ఋణం ఎప్పటికి తీర్చుకోలేనని, మీ అందరి ఆశీర్వాదంతోనే ముఖ్యమంత్రి కెసిఆర్ నన్ను బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని, మీ ఆశీస్సులకు ఎప్పుడూ ఋణపడి ఉంటానని మదన్‌లాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, సొసైటీ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## న్యూలిటిల్ ఫ్లవర్‌లో ఉపాధ్యాయ దినోత్సవం

**వైరా, సెప్టెంబర్05, (ప్రభాతవార్త):** వైరాలోని న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయం తిని పురస్కరించుకొని చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ భూమేష్‌రావు, డైరెక్టర్ సుమన్, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ పూలమాల వేశారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి స్వీయ బోధన చేసి ఎంతగానో ఆకట్టుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ పి.భూమేష్ రావు, డైరెక్టర్ సుమన్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నాలుగు గోడల మధ్య పాఠాలు చెబుతూ అంచెలంచెలుగా ఎదిగి అత్యున్నతమైన పదవులను అలంకరించిన తీరు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న మనందరికీ ఆదర్శప్రాయుడని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## గన్నవరంలో ఉపాధ్యాయ దినోత్సవం

**వైరా, సెప్టెంబర్05, (ప్రభాతవార్త):** వైరా మండలం గన్నవరం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులని సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు సైదయ్య మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థుల తలరాతలను మార్చే గురుతర బాధ్యత కేవలం ఉపాధ్యా యుల పైనే ఉందన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యా యులు, వి ద్యా ర్థు లు పాల్గొన్నారు.



## హెచ్‌ఒన్ యూనియన్‌లో సభ్యత్వం తీసుకున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్



*తల్లాడ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త*

వైద్య, ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్ ఒన్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు మంగళవారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పల్లె దవాఖానాలలో పనిచేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ స్వచ్ఛందంగా ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర జాయింట్ సెక్రటరి వై. సురేష్ ఆధ్వర్యంలో హెచ్‌ఒన్ యూనియన్‌లో సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి, ముద్దునూరు, కుర్నవల్లి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, రాజశ్రీ, త్రివేణి, కుమారి, అవుట్ సోర్సింగ్ ఎఎన్ఎం శ్రావణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశానికి సగం మందికి పైగా ఎంపిటిసిలు, అధికారులు డుమ్మా

### - నివేదికలు చదవకుండానే ముగిసిన సర్వసభ్య సమావేశం





*తల్లాడ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త*

మూడు నెలలకోసారి జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా డుమ్మా కొట్టారు. అధికారులతో పాటు ఎంపిటిసిలు కూడా సగం మంది కూడా హాజరు కావటం లేదంటే వారిలో ఎంత నిర్లక్ష్య వైఖరి ఉందో అర్థమవుతుంది. మండల పరిషత్‌లకు నిధులు రాకపోవడంతో ఎంపిటిసిలు గైర్హాజరు అవుతుండగా అధికారులు కూడా నివేదిక చదువుకుంటూ వెళ్ళటమే తప్పా చేసేదేమీ లేదని ప్రజాప్రతినిధులతో పోటీపడి సమావేశాలకు గైర్హాజరవుతున్నారు. సంబంధిత అధికారుల నివేదిక పూర్తి కాకుండానే సమావేశం ముగియక ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్‌ను ప్రజాప్రతినిధులు సన్మానించారు. కేవలం సన్మానం చేయటానికే మండల పరిషత్ సమావేశం ఏర్పాటు చేశారనే సందేహం కూడా కలిగే పరిస్థితి ఏర్పడింది. ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, ఎంపిటిసిలు చల్లా తిరుమలాదేవి, మోహన్, రుద్రాక్ష బ్రహ్మం, అధికారులు ఎం. అశోక్, ఎండి. తాజుద్దీన్, డాక్టర్ రత్నమనోహర్ , సర్పంచ్‌లు పొట్టేటి సంధ్యారాణి, శీలం కోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో గురుపూజోత్సవ వేడుకలు



*తల్లాడ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త*

మండలంలో అన్నారుగూడెం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు హెచ్ఎం సరోజినితో పాటు ఉపాధ్యాయులకు మొక్కలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మాదినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నేనే వెంగన్నపేట మీ ఇంటికి వచ్చే వాడినిగా.. - నాయకులతో తుమ్మల



*తల్లాడ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త*

గండుగులపల్లిలో ఉన్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసేందుకు మంగళవారం వెళ్ళిన నాయకులను తానే వెంగన్నపేట వచ్చే వాడినిగా అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రేజర్ల, వెంగన్నపేట ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకరరావు, వెంగన్నపేట సర్పంచ్ బండారి ఏడుకొండలు, మాజీ సర్పంచ్ అనుమోలు బుద్దిసాగర్‌లు తుమ్మలకు సంఘీభావం తెలిపేందుకు వెళ్ళగా ఇటీవల అనుమోలు బుద్ది సాగర్ తల్లి మృతిచెందిన విషయం తెలుసుకుని నేను వెంగన్నపేటకు వచ్చే వాడిని, మీరెందుకు వచ్చారని తుమ్మల వ్యాఖ్యానించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వెంగన్నపేటకు రాలేకపోయానని మీరే ఇక్కడికి వచ్చినందుకు అభినందనలు అంటూ బుద్దిసాగర్, ప్రభాకర్‌రావు, ఏడుకొండలుతో తుమ్మల అప్యాయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనుమోలు నాగేశ్వరరావు, తెనాలి రాములు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి విధానాలపై కరపత్రాలు పంపిణి



*తల్లాడ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త*

సిపిఎం పార్టీ కేంద్ర కమిటి ఆధ్వర్యంలో కేంద్రంలో బిజేపి అనుసరిస్తున్న విధానాలపై మంగళవారం మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. గోపాలపేట గ్రామ సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి, ప్రతి దుకాణం వద్దకు వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ నాయకులు పులి వెంకట నర్సయ్య, సూదా హనుమంతరావు, కొమ్మిన్ని బాబు, ముచ్చింతల చెన్నయ్య, తాళ్ళూరి రాములు, అమర్లపూడి భవాని, నాగులు, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తులూరికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

*సత్తుపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*



డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని సత్తుపల్లిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న చిత్తులూరి ప్రసాద్ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఎంపుకు, పాఠశాలలో నిర్వహిస్తున్న వారి వాట్సప్ గ్రూప్‌లు, విద్యా సాంస్కృతిక కార్యక్రమాలు, పాఠశాల యాజమాన్య కమిటీ, తల్లిదండ్రుల సమావేశాలు వంటి ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ విద్యాశాఖ అధికారులు ఖమ్మం జిల్లా ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయుడి అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. తాను చేసిన సేవలను గుర్తించి అవార్డు కోసం దరఖాస్తు చేయనప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ అవార్డు ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. చిత్తులూరికి అవార్డు ప్రకటించడం పట్ల పాఠశాల పూర్వవిద్యార్థుల కమిటకీ అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్తూరు ఉమా మహేశ్వరరావు, చింతలపాటి సత్యనారాయణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్. ముబీనా, సభ్యులు అబ్దుల్లా, నాగుల్ మీరా, కవిత, ఆస్మా, ఆశా, ఫణి, మండల విద్యా నోడల్ అధికారి ఎన్. రాజేష్‌రావు, సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.




## పెనుబల్లిలో ఉచిత వైద్య శిబిరం



*పెనుబల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త*

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లంకాసాగర్ ఆధ్వర్యంఓల మండల కేంద్రమైన పెనుబల్లిలో వైద్యులు డాక్టర్ సీహెచ్. కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరానికి హాజరైన 120 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వీరిలో ఆరు జ్వరం కేసులు కాగా రక్త నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంపిఓ, గ్రామ పంచాయితీ సెక్రటరీతో పాటు హెచ్ఎస్.నాగేశ్వరరావు, ప్రకాశరావు, పొట్టెమ్మ, ఎఎన్ఎం వరలక్ష్మి, మంగతాయమ్మ, రాణి, కృష్ణకుమారి, కుమారి, రవికుమార్, పృధ్వి, ఆశా కార్యకర్తలు రాణి,తిరుపతమ్మ, లక్ష్మి, శాంతకుమారి, భూలి, నాగమణి, స్వాతి, కుమారి, మరియమ్మ పాల్గొన్నారు.

## జప్తు బియ్యం వేలం వాయిదా



*కల్లూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త*

కల్లూరు సివిల్ సప్లై గిడ్డంగి వద్ద గతంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జప్తు చేయబడిన రేషన్ బియ్యం 927.81 క్వింటాళ్ళ మంగళవారం వేలం పాట వేయగా ఇద్దరు మాత్రమే హాజరు కావడంతో కోరం పూర్తి కానందున వేలం పాటను వాయిదా వేస్తున్నట్లు ఇంఛార్జి డిఎస్ఓ, డిఎం. జి. శ్రీలత ప్రకటించారు. మళ్ళీ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు తిరిగి తేదీను ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఖమ్మం అర్బన్ డిటి అబ్దుల్ నిసాన్, బి. ఉపేందర్, డిఎస్ఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ కె. కిరణ్‌కుమార్, ఆర్ఐ సివిల్ సప్లై మధిర, సివిల్ సప్లైగోడౌన్‌ఆర్ఐఖాజామొహిద్దీన్ పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు అవగాహన

*కల్లూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త*



కల్లూరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం, చెన్నూరు ఆరోగ్య కేంద్రంలో మంగళవారం తరుణ వ్యాధులు, క్షయ వ్యాధి, సాధారణ ప్రసవాలు, గర్భిణీ స్త్రీలకు అందించే సేవలు, కుష్టు వ్యాధి తదితర వాటిపై వైద్యులు నవ్యకాంత్, తబస్సుమ్‌లు ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీకర్, రామారావు, సీహెచ్‌ఓ రేవతి, ఎఎన్‌ఎంలు సునీత, చిట్టెమ్మ, కృష్ణవేణి, నాగమణి పాల్గొన్నారు.

## గురుకులంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



*కల్లూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త*

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కల్లూరు గురుకుల కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఘు కళ్యాణి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కడియంను కలిసిన ఎంఆర్‌పిఎస్ నేతలు

*మహబూబాబాద్ (నెహుసెంటర్ )సెప్టెంబర్5 ప్రభాతవార్త:*

మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిని మంగళవారం హన్మకొండలోని తన క్యాంపు కార్యాలయంలో యంఆర్‌పిఎస్ మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షుడు కొండ్రు ఎల్లయ్య కలిశారు. స్టేషన్ ఘన్‌పూర్ నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటిలో ఉంటున్న కడయం కు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు .అట్లనే మానుకోటలోని 17వార్డులో ఉన్న కెటిఆర్ కాలనీకి సిసి రోడ్డుకు 10లక్షలు కోరగా కడియం సానుకూలంగా స్పందించి తన ఎమ్మెల్సీ నిదులనుండి ఇస్తానని హామీ ఇచ్చారు.కడియంను కలిసినవారిలో పులిశ్రీను, ముప్పగుట్టయ్య,సిహెచ్‌రాధ,సంధ్యా,తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది




**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ విభాగం, కల్చరల్ కమిటి ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవంను పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటంకు ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణన్ భారతదేశ తొలి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా అందించిన సేవలు చిరస్మరణీయమని ఆమె అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న మన కళాశాలలో మంచి నిపుణులైన అనుభవం ఉన్న అధ్యాపకులు ఉన్నారని, పక్కా భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె చెప్పారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులకు ఆమె పూల మొక్కలను అందచేసారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రామ్ అధికారిణి బి.కవిత, కల్చరల్ కమిటి కోఆర్డినేటర్ ఆర్.కోటమ్మ, వైస్‌ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, అధ్యాపకులు జానకిరామారావు, సిహెచ్. శ్రీనివాస్, డాక్టర్ బి.నాగేశ్వరరావు, మాధవి, అనిత, డాక్టర్ ఆర్.వెంకట్రాజం, వాణి, అప్పారావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## మట్టి సేకరణను ప్రారంభించిన బిజేపి నేతలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** ఆజాధికా అమృత్ మహోత్సవంలో భాగంగా బిజేపి ఆధ్వర్యంలో అమరవీరుల జ్ఞాపకార్ధం పవిత్ర అమృత్ ఘాట్ నిర్మించనున్నారు. అందులో భాగంగా పవిత్ర స్థలాల నుండి మట్టి సేకరించేందుకు మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని మంగళవారం కొత్తకొత్తూరు గ్రామం నందు బిజేపి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి నాయకులు పాగర్తి సుధాకర్, తోగాటి నాగాచారీ, సురగాని పెద్దయాకయ్య, కొత్తపల్లి వెంకటేష్, కందరబోయిన గోపి, జడ కోటేశ్వరరావు, సురగాని తులిసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారాన్ని తలపించిన కందాళ పర్యటన

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో మరో 2నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ 119నియోజకవర్గాల్లో 114 నియోజకవర్గాల్లో తమ పార్టీ ఎమ్మెల్యేలు అభ్యర్థుల జాబితాను విడుదల చేసి ప్రత్యర్థ పార్టీలకు సవాలు విసరడంతో పాలేరులో టీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంత మంది టికెట్ ఆశించిన వారిలో ప్రముఖులకు టికెట్ దక్కకపోవటంతో వారు వేరే పార్టీ వైపు వల్లటం ఎమ్మెల్యే కందాళ పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో కాకరవాయి, మేడిదపల్లి గ్రామాల్లో పర్యటించారు. కాకరవాయి గ్రామంలో షేక్ జిలాని ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్‌కె అజిత్ వాటర్ ప్లాంట్‌ని ఆయన



ప్రారంభించారు. మొదట ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పెమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డికి కాకరవాయి గ్రామంలో ఎమ్మెల్యేకి ఘనతను పలికారు. మొదట ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే మహిళల కోలాటాలు డప్పు, వాయిద్యాలకు డీజే చప్పుడులతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, ఎంపీపీ మంగిలాల్, మినరల్ దేశం డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, వాటర్ ప్లాంట్ నిర్వాహకులు జిలాని అజీజ్, గ్రామ సర్పంచ్ మౌనిక, శ్రీనివాస్, ఉప సర్పంచ్ అన్నం లింగారెడ్డి, కటుకూరి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు దేవరం దేవేందర్‌రెడ్డి, బోడ మంచినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేత



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** వైద్య, పారిశుద్యశాఖలలో ఖాళీలను భర్తీ చేయాలని, గ్రామాలలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలని, వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులను అరికట్టాలని కోరుతూ పివోడబ్ల్యూ, పివైఎల్ ఆధ్వర్యంలో ఆయా సంఘాల నాయకులు మంగళవారం నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డికి వినతిపత్రం అందచేసారు. గ్రామాలలో ప్రభలుతున్న వైరల్ ఫీవర్‌లు, పారిశుద్ధ్య సమస్యల పై వారు సర్వే చేసి సదరు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పివోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.జాన్సీ, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వి రాకేష్, ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, పివోడబ్ల్యూ, పివైఎల్ నాయకులు షకీల, వెంకటేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు పేదరికం అడ్డు కారాదు: రాయల

**తిరుమలాయపాలెం, ా ప్రభాతవార్త :** విద్య ఎవ్వరి సొంతం కాదు... విద్యకు ధనిక, పేదరికం తేడా లేదు. ఎన్నో కాయ కష్టాలు ఎదుర్కొని కష్టపడి చదివి ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డి పట్టా పొందిన తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన తిమ్మిడి వెంకన్న సుభద్రల కుమారుడు తిమ్మిరి నాగరారజు కడు నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి ఉస్మానియా యూనివర్శిటీలో పీహెచ్‌డి పొంది పలువురికి ఆదర్శంగా నలిచిన నాగరాజు తల్లిదండ్రులను టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అభినందించారు. విద్యకు పేదరికం అడ్డం కాదని కష్టాలను ఇష్టాలుగా మార్చుకొని కష్టపడి చదివి ఉస్మానియా యూనివర్శిటిలో పిహెచ్‌డి పట్టా పొందిన తిమ్మిరి నాగరాజు కుటుంబ సభ్యులను ఆయన ఘనంగా సన్మానించారు. ప్రతి విద్యార్ధి చెడు అలవాట్లకు దూరంగా ఉండి కష్టపడి చదివినట్లయితే నాగరాజు లాగా ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తిమ్మిడి నాగరాజు పీహెచ్‌డి పట్టా పొంది ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు. వారి కుటుంబానికి ఎప్పటికి అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెష్ నాయకులు ఉన్న రాజశేఖర్, కూసుమంచి మండల నాయకులు అంకిని వాసురావు, పత్తి నాగేశ్వరరావు, రమేష్‌రెడ్డి, తిమ్మిడి హన్మంతరావు, ఎన్ ఎస్ఐయు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి మోహన్, మండల యువత నాయకులు బత్తుల రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యావసర ధరలకు వ్యతిరేకంగా ఆరెగూడెం గ్రామం నందు మంగళవారం సిపిఎం గ్రామ కమిటి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వారు నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కొరట్లగూడెం జోన్ కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు మీగడ లింగరాజు, గోళ్ళ అచ్చాలు, అప్పారావు, కోటయ్య, లొడుగు శ్రీను, దొంతగాని జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ధరలను తక్షణమే తగ్గించాలి

**కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** కామేపల్లి మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మండలంలో అన్ని గ్రామ పంచాయితీలలో నిరసన కార్యక్రమాలను ఈ నెల 7వరకు నిర్వహించి 8న తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించటం జరుగుతుందని ఆ పార్టీ జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ తెలిపారు.పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.అందులో భాగంగా మంగళవారం పెంజరమడుగులో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.నిత్యావసర సరుకులు, గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచి ప్రజలపై అదనపు భారాలు మోపుతున్నాయని విమర్శించారు.రైతులు సాగు చేస్తున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వింజం నాగభూషణం, గ్రామ శాఖ కార్యదర్శి కిన్నెర రామచంద్రయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను గౌరవించడం అంటే మనలను మనం గౌరవించుకున్నట్లే....

**కామేపల్లి, ాప్రభాతవార్త:** కామేపల్లి మండలం ముచ్చర్ల, జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్స వంను మంగళవారం ఘనంగా ని ర్వ హి ం చా ర ు . హె చ్ ఎ ం కామేశ్వరరావు, ఎన్‌జీసీ కన్వీనర్ పెసర ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమతమ గురువులను శాలువా, పెన్, తాంబులం, పండ్లు, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెసర ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.... తమ తమ సబ్జెక్టులను బోధిస్తూనే విద్యార్థుల కేరీర్ డెవలప్ మెంట్ కోసం వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తూ శిష్యులు ఎంత ఎత్తుకు ఎదిగినా దానినే పరమానందంగా భావించే గురువులు, శిష్యుల ఎదుగుదలనే గురుదక్షిణగా భావించే గురువులు ఉన్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, సత్యనారాయణ, కృష్ణ, మురళీకృష్ణ, రవికుమార్, ఈర్యా, గంగ, స్వర్ణలత, పద్మ, ప్రసాద్, బాబురావు, రఘుకుమార్, రాజశేఖర్, కబీర్‌దాస్, శర్మ, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఇంటి నంబర్లు కేటాయింపునకు చర్యలు చేపట్టాలి

**- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జెడ్పీచైర్మన్ కోరం కనకయ్య**

**- పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధు, కలెక్టర్ ప్రియాంక ఆల**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 5 – ప్రభాతవార్త:**
గిరిజనులకు ఇంటి నంబర్లు కేటాయింపునకు చర్యలు చేపట్టాలని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. మంగళవారం జెడ్పీ కార్యాలయంలో వ్యవసాయ, మిషన్ భగీరథ, జాతీయ ఉపాధి హామీ పథకం, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, అటవీ, వైద్య, పంచాయతీ శాఖలపై నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మంచినీటి సరఫరా గ్రామ పంచాయతీలు ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామని, నిర్వహణ బాద్యతలు ఏజెన్సీలకు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోడు పట్టాలు రాలేదని సభ్యులు తెలిపిన వివరాల మేరకు విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎమ్మెల్సీ తాతఆ మధు మాట్లాడుతూ... సర్వసభ్య సమావేశంలో చర్చించిన అంశాలపై లోతుగా విశ్లేషణ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, మా వరకు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తీసుకున్న చర్యలపై సభ్యులకు నివేదికల ప్రతులను అందజేయాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ... పోడు భూములకు పట్టాలు జారీ కోసం వచ్చిన ధరఖాస్తులు విచారణ చేస్తామని అన్నారు. సర్వే జరిగి పట్టాలు రాని వివరాలను జిల్లాస్థాయి కమిటీలో ఆమోదించారా, తిరస్కరించారా అన్న అంశాలపై పరిశీలన చేస్తామని అన్నారు. పోడు పట్టాలు జారీలో అటవీ గెజిట్‌లను పరిశీలన చేస్తామన్నారు. లిఖిత పూర్వకంగా అందజేస్తే విచారణ నిర్వహించిన తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆళ్లపల్లి మండలం కస్తూర్బా గాంధీ పాఠశాలలకు ప్రహరీ మంజూరు చేయాలని కోరగా ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు మధుసూధన్‌రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కో ఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.





## ఉపాధ్యాయ వృత్తి అనేది చాలా ఉత్తమమైనది

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

**భద్రాచలం ప్రభాతవార్త:**
ప్రపంచంలో జీవిస్తున్న 25 లక్షల ప్రాణకోటిలో మానవజన్మ ఉత్తమమైనదని, అటువంటి మానవులుగా పుట్టిన అందులో ఉత్తమమైనది ఉపాధ్యాయ వృత్తి అని, అటువంటి ఉపాధ్యాయ వృత్తిని మనమందరం పిల్లలకు చదువు నేర్పించి వారి యొక్క జీవితాన్ని బంగారు బాటలో పయనించేలా చేసినప్పుడే మన వృత్తికి న్యాయం చేసిన వారం అవుతామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ సంబంధిత అవార్డు గ్రహీత ఉపాధ్యాయులకు, సిబ్బందికి సూచించారు. మంగళవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి అనేది చాలా ఉత్తమమైనదని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న మీరు గిరిజన పిల్లలకు తల్లిదండ్రులకు మీద దృష్టి మరలకుండా మీరే తల్లిదండ్రులు గురువుల పిల్లలు తప్పు చేస్తే దండించేది మీరే అని అన్ని విధాల పిల్లల భవిష్యత్తును కాపాడేది కూడా మీరే అని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ ప్రపంచ మేధావి, గొప్ప శాస్త్రవేత్త అలాగే ఆయన జన్మదిన సందర్భంగా టీచర్లు అందరూ గొప్పవారని సమాజం ముందకు పోవాలన్న సమాజం నాశనం కావాలన్నా టీచర్ చేతిలో ఉందని అన్నారు. గిరిజన పిల్లలకు బాగా విద్యాబుద్ధులు నేర్పించి వారిని వారి భవిష్యత్తును పై స్థాయికి వెళ్లేలా హెచ్ఎంలతో మొదలుకొని, ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ ప్రత్యేక చొరవ చూపాలని ఆయన అన్నారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖలో పనిచేయుచున్న ఉపాధ్యాయులను, సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీ ఎంఓ రమణయ్య, ఏటీడీఓలు నరసింగరావు, రూపా దేవి, చంద్రమోహన్, జిసిడిఓ అలివేలు మంగతాయారు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల అభ్యున్నతే బిఆర్ఎస్ లక్ష్యం

**-కళ్యాణి లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ రేగా**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండలంలోని తహసిల్దార్ కార్యాలయం నందు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 40 మంది లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.40 లక్షల విలువగల చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు బిఆర్ఎస్ సర్కార్ ఆర్థిక భరోసా ఇస్తున్నదని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. నిరుపేద తల్లిదండ్రులు ఆడపిల్లల పెండ్లికి ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అద్భుతమైన పథకం అని, రాజకీయాలకతీతంగా పథకాన్ని అమలు చేసి రాస్ట్రంలోని ప్రజలతోనే కాకుండా ఇతర రాష్ట్ర ప్రజలతో కూడా ప్రభుత్వం ప్రశంసలు పొందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు

**-ఇద్దరు మావోయిస్టులు మృతి**

**చర్ల, ప్రభాతవార్త :**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో మంగళవారం ఉదయం భద్రతా బలగాలు జరిపిన సంయుక్త ఆపరేషన్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. పూర్తి వివరరాలోకి వెళ్లగా ఇంటెలిజెన్స్ ఏజెన్సీ సూచనల ఆధారంగా సీఆర్‌పీఎఫ్ 223 బెటాలియన్‌కు చెందిన జవాన్‌లు డీఆర్‌జీ, జిల్లా పోలీసు ఫోర్స్‌తో కలిసి చింతగుప్ప పోలీసు స్టేషన్ పరిధిలోని తాడ్మెట్ల -దులేడ్ అడువులలో ఆపరేషన్ ప్రారంభించగా మంగళవారం ఉదయం జాగరగుండ ఏరియా కమిటీకి అనుబంధంగా ఉన్న 12 మంది మావోయిస్టుల ఉనికి గురించి బలగాలు ఇన్‌ఫుడ్ చేశారని, పోలీసు అధికారుల ప్రకారం, తిరుగుబాటుదారులు ఉదయం 6 గంటలకు తడ్మెట్ల - దూలెట్ అడువులలో పార్టీపై మెరుపు దాడి చేశారని పోలీసు ఉన్నతాధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. వెంటనే రంగంలోకి దిగిన జవాన్‌ల ఆత్మరక్షణ కొరకు ఎదురుదాడికి దిగారు. కొద్దిసేపు ఎన్‌కౌంటర్ తరువాత రుగుబాటుదారులు అడువుల్లోకి పారిపోయారని, తదుపరి కూంబింగ్ ఆపరేషన్‌లో భద్రతా సిబ్బంది ఇద్దరు మగ మావోయిస్టుల మృతదేహాలను కనుగొన్నారని పేర్కొన్నారు. వీరిని తాడ్‌మెట్ల వాసి జోగా కుమారుడు మిలీషియా కేడర్ సోధి దేవా, మరొక వ్యక్తి తాడ్‌మెట్ల నివాసి బుండి కుమారుడు రవాదేవగా గుర్తించడం జరిగిందని, వీరు జాగరగుండా ఏరియా కమిటీకి పనిచేశారని, ఒక్కొక్కరి తలపై రూ.1లక్ష రివార్డును మోసుకెళ్ళారని, ఈ ఏడాది జూన్‌లో జరిగిన శిక్షా దూత్ కవాసి సుక్కా, ప్రస్తుత ఉపసర్పంచ్ తాడ్మెట్ల మడ్వి గంగ హత్యలో వీరి ప్రమేయం ఉందని అధికారులు తెలిపారు. అనంతరం సమీపంలోని కోర్సా కోసా హత్య కేసులో కూడా వీరి పేర్ల ఉన్నాయని, పోలీసు ఇన్‌ఫార్మర్ అనుమానంతో కోసాను దారుణంగా ఉరితీశారని పేర్కొన్నారు. ఘటన స్థలం నుండి 12 బోర్ డబుల్ బ్యారెల్ రైఫిల్‌తో పాటు, స్పాట్ నుండి ఒక పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్నారు. భద్రత బలగాలు ఆ ప్రాంతంలో భారీ కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి.

## అడవి నరికిన వ్యక్తిపై కేసు నమోదు : ఎఫ్ఆర్ఓ

**ప్రభాతవార్త పినపాక సెప్టెంబర్ 01**
మండల పరిధిలోని దుగినేపల్లి బీట్ ఏరియా రిజర్వు ఫారెస్ట్ భీమవరం కంపార్టుమెంట్ నెంబర్ 42లో సపావత్ వెంకన్న అడవిలో చెట్లు నరుకుతుండగా గమనించిన అటవీ శాఖ అధికారులు అతన్ని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి అటవీశాఖ కార్యాలయానికి తీసుకొచ్చారు. అనంతరం ఎఫ్ఆర్ఓ తేజస్వి మాట్లాడుతూ అనుమతులు లేకుండా అడవిని శుభ్రం చేస్తుండడంతో ఫారెస్ట్ కన్జర్వేషన్ యాక్టు కింద నిందితుడు నిందితుడు వెంకన్నపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్డు మణుగూరుకు తరలించామని తేజస్విని తెలిపారు. ఎవరైనా అటవీ శాఖ సంబంధించిన భూములను అక్రమించాలని చూస్తే అటవీ హక్కుల చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఎఫ్ఆర్ఓ తేజస్వి హెచ్చరించారు.

## స్వరాష్ట్రంలో అభివృద్ధి

**-గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం**

**-రూ.1.40 కోట్లతో సిసి రోడ్లు ప్రారంభం**

**-ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు విస్తృతంగా పర్యటించి, పినపాక పట్టి నగర్, మోరంపల్లి బంజర, నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం గ్రామపంచాయతీలలో సుమారు రూ.1,40,00,000తో నిర్మించిన 28 సీసీ రోడ్లను ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. మండల పర్యటనకు వచ్చిన రేగా కాంతారావుకి ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా శాలువాలతో, పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నారని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరుతున్నాయని అన్నారు. గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పల్లె ప్రగతిలో గ్రామాలు పచ్చదనంగా మారాయి అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది అన్నారు. గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసి, అధిక నిధులు కేటాయిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది అన్నారు. ప్రతి పల్లెకు పక్క రోడ్లను నిర్మించానలి సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు.